

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 182 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 29, మే 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# మానవ జన్మకు.. మనుగడ కరువు










అభివృద్ధి అనేది అట్టడుగు వర్గాలకు జరగాలి సంపన్నులకు కాదు

ప్రజలపై విషం గక్కుతున్న ప్రభుత్వాలు

అభివృద్ధిని అంటిపెట్టుకొని జీవిస్తున్నది సామాన్యుల బడా బాబులా !

ఏం చేసినా చెల్లుబాటు అవుతుందిలే అని విర్రవీగితే కష్టం

ఏర్పడకుండానే గత ప్రభుత్వాలకు మించిన గందరగోళాలను సృష్టిస్తున్నారు

గుంటూరు టౌన్ రోడ్డుపై పోలీసుల వీరంగం విర్రవీగుడుతనానికి నిదర్శనం

ఫోన్ ఎత్తి సమాధానం చెప్పలేని స్థితిలో పోలీస్ అధికారులు

అడ్డగోలు గెలుపు అధికార దుర్బివృద్ధికి మూల కారణం

నాయకుల ఆస్తులు నామరూపం లేకుండా పెరుగుతున్నాయి

ప్రజలు ఆకలి కోసం అల్లాడుతున్నారు

ప్రజలకు విలువ ఇవ్వని ప్రభుత్వాలను పాతాళంలో పాతరెయ్యాలి : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ప్రజాస్వామ్య ప్రభుత్వాల పరిధిలో ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కు ప్రభుత్వాలే కల్పించాలని డాక్టర్ బరిగెల శివ అన్నారు. అధికారాలలో కొనసాగుతున్న ప్రభుత్వాలు గతంలో ప్రతిపక్షాలు చేసిన పనులను పదేపదే ప్రస్తావిస్తూ ప్రజల మనుగడను దెబ్బతీస్తున్నాం న్నారు. దేశంలో నాయకుల ఆస్తులు నామరూపం లేకుండా పెరిగిపోతుంటే బుక్కడు బువ్వ కోసం అలమటిస్తూ, అల్లాడుతూ ప్రయాస పడుతున్న ప్రజలు కోట్లల్లో కలరన్నారు. చదువుకున్న జ్ఞానవంతులు ఏ కులానికి చెందిన వారైనా అగ్రవర్ణాలతో సమానంగా కూర్చొని సంభాషించే హక్కులను అనుభవించాల్సిన నేటి దినాల్లో యావత్ భారత దేశ మత స్వరూప రేఖల్ని ప్రభావితం చేస్తున్నారని డాక్టర్ ప్రవీణ్ పగడాలను కిరాతకంగా హతమార్చారన్నారు. ప్రవీణ్ పగడాల మరణాంతరం ప్రభుత్వాలు ఆడుతున్న డ్రామాలు అంతా ఇంతా కాదన్నారు. ఎవరిదైనా ఒకటే జన్మని ప్రస్తుత దినాల్లో ప్రవీణ్ పగడాల లాంటి పరిజ్ఞాన వంతుడు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడున్నాడో పరిశీలించుకొండన్నారు. ఓర్వలేక చేసిన హత్యను వంకర మార్గంలో సభ్య సమాజాన్ని తప్పుతో పట్టించిన పోలీసు అధికారులు జీవితంలో ఎన్నటికున్న కేసులో ఇరుక్కోక తప్పదన్నారు. ఒక వ్యక్తిని హతమార్చాలంటే కేంద్రస్థాయి శక్తిని ఉపయోగించారంటే ఆ వ్యక్తి ఎంతటి ప్రభావంతుడో దేశ ప్రజలు గమనిస్తున్నార న్నారు. డబ్ల్యూ పి నెంబర్ 428/2020 కేసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఆశ్చర్యపడే విధంగా సమర్పించబడిన భారతదేశ పురాతన చరిత్ర ఆధారాలను వెలికి తీయగలిగాడు అంటే అతడు ఎంత సమర్థవంతమైన

- మిగతా 2లో..

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్

ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం

కెసిఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు

కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లో 55 వేల ఉద్యోగాల భర్తీ

బిఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడిక్కడ నిలదీయండి

చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హితవు

ఎస్సీ గురుకుల టాపర్లకు బహుమతులు అందించిన రేవంత్



2



## పార్టీలో నిజమైన కార్యకర్తలే సుప్రీం

కార్యకర్తలే అధినేతలుగా మహానాడు

కోవర్టు రాజకీయాలు సహించేది లేదు

వైఎస్ వివేకా హత్యలో నన్నే మోసం చేయాలని చూశారు

మహానాడు రెండోరోజు ప్రసంగంలో చంద్రబాబు

వివరాలు 2లో

## సత్తా అంటే జగన్‌ను తిట్టడం కాదు

సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు

సత్తా అంటే సూపర్ సిక్స్ హామీల అమలు

ఎవరి ఇంటికైనా వెళ్లి హామీల గురించి అడగ గలరా

మహానాడుపై జగన్ సూటి ప్రశ్న

3



## తెలంగాణహైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్

సిఫార్సు చేసిన సుప్రీం కొలీజియం

**హైదరాబాద్,మే28(జై భీమ్ న్యూస్):**



తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) పేరును కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ సింగ్ 1965, జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తరవాత 2001లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# మానవజన్మకు “మనుగడ”కరువు

మొదటి పేజీ తరువాయి

పరిజ్ఞానవంతుడో అర్థం చేసుకోవాలన్నారు.పోలీస్ అధికారులరా మీరు నిజాయితీపరులైతే మార్చి 24న హత్య జరగగా 27న ప్రవీణ్ పగడాలకు సంబంధించిన వ్యక్తిగత ఐప్యాడ్ ల్యాప్టాప్ సెల్ ఫోన్ అకౌంట్స్ ఎందుకు సీజ్ చేశారో మీ మనస్సాక్షిపై మీ గుండెల మీద చేయి వేసుకొని ప్రమాణం చేసి చెప్పండన్నారు.ప్రజలను వర్గాలుగా విడగొట్టి పరిపాలిస్తూ నచ్చిన వర్గాలను ఒకరకంగా నచ్చని వర్గాలను మరోరకంగా చూస్తుండడం ప్రజలు గమనిస్తే లేరని ప్రభుత్వాలు భావించడం పొరపాటునన్నారు. చతిస్గడ్ లో దొరతనంగా నక్సలిజంను అణిచివేస్తున్నామని ఎన్కౌంటర్స్ చేసిన కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన ఎందుకు సమాధుల ఖణణం చేస్తున్నారని నిలదీశారు.ఆపరేషన్ సింధూర్ పక్కదారి పట్టగా ఆపరేషన్ కగార్ఆదివాసుల ప్రాణాలను పొట్టన పెట్టుకుంటున్నారు.సామాన్యులు ఎన్కౌంటర్ చేయబడుతుండగా చివరకు న్యాయస్థానాలు కూడా పట్టించుకోకపోవడం చరిత్రలో మొదటిసారిగా చూస్తున్నామన్నారు.చదువు చక్కగా రాని మంత్రులు కూడా ఎగిసేగిసి పడుతూ మీడియా ఇంటర్వ్యూలలో కూర్చొని మర్యాద తప్పి మాట్లాడుతున్నారన్నారు. ఆకాశమంత అబద్దాలను నిజాలని ప్రచురించుకుంటున్న ప్రభుత్వాలను చూస్తుంటే ప్రజాస్వామ్యం అవమానంతో తలదించుకుంటుందన్నారు. ప్రజలపై విషంఘక్కాలంటే ప్రభుత్వాలు ఆ మాత్రం అనిచివేయక తప్పదంలేదన్నారు. గుంటూరు టౌన్ పరిధిలో నడిరోడ్డుపై ముగ్గురు దళిత మైనారిటీ యువకులను పోలీసులు చితకబాదిన తీరు ముమ్మాటికి నేరంకింద పరిగణించాల్సిందేనన్నారు. తప్పులను శిక్షించే విధానం అదేనా అంటూ పోలీస్ అధికారులను జై భీమ్ మార్నింగ్ లైవ్ న్యూస్ లో ఘాటుగా నిలదీశారు. ఇట్టి సంఘటనపై ప్రజా సంఘాలు మానవ హక్కుల సంఘాలు హెచ్ఆర్సి సంఘాలు స్పందించాలని పిలుపునిచ్చారు.పోలీసు అధికారులకు చాతనైతే ఇదే సంఘటన అగ్రవర్ణాల మీద గాని ప్రభుత్వంలో కొనసాగుతూ తప్పులు చేస్తున్న నాయకులపై గాని ప్రజలకు ఇచ్చిన హామీలను విడమర్చి దొడ్డి దారిన, దొంగతనాన పాలిస్తున్న ప్రభుత్వ నాయకులపై గాని చేయగలరా అంటూ నిలదీశారు.సామాన్యులపై ప్రతాపం చూపి ఖాకీ పరువు తీయకండని హితవు పలికారు. సంఘటనకు పాల్పడిన పోలీస్ అధికారులను హెచ్చరించారు. న్యాయస్థానాలను చట్టాలను పరిధిలోనికి తీసుకొని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తామంటే చట్ట పరిధిలో దోషులవుతారనే సంగతిని మరిచిపోవద్దని గుర్తుకు చేశారు.సామాన్యులపై జులుం చేస్తున్న పోలీస్ అధికారులది ఏం ప్రజారక్షణ పాలనో అంతుచిక్కడం లేదన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడినది మొదలుకొని దళితులను అత్యంత హీనంగా పరిగణిస్తూ విచక్షణారహితంగా దాడులు చేయిస్తుందన్నారు. ప్రజలను వర్గాలుగా విడగొట్టి పరిపాలించడం ప్రభుత్వాల దరిద్రానికి నిదర్శనం లాంటిదన్నారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన వాళ్లు దినదినం దిగజారిపోతున్నారని తీవ్ర మనోవేదన వ్యక్తం చేశారు. పబ్బులకు,స్నూకర్స్ గేమ్ లకు ,రేవ్ పార్టీలకు,పేకాట , అడ్డగోలు బెల్టు షాపులకు, అక్రమ మద్యం రవాణా సంస్థలకు,కల్తీ మద్యం నిర్వహణ సంస్థలను పెంచి పోషిస్తున్నది అక్రమంగా దొడ్డిదారిన పరిమితులను కల్పిస్తున్నది ప్రభుత్వాలలో కొనసాగుతున్న రాజకీయ నాయకులు వంతు కాదాని సూటిగా నిలదీశారు.రాజకీయ నాయకుల మధ్య పగలు ప్రతికారాలు ఎక్కువైపోయాయని వాటి వల్ల ప్రజాసేవకు తీవ్ర అంతరాయం వాటిల్లుతుందన్నారు. ప్రజాస్వామ్య విలువలను గుర్తుకు చేస్తున్న ప్రజాస్వామ్య వాదులపై మొండిగా వాదించే,మొండిగా వ్యవహరించే ప్రభుత్వ నాయకులే ప్రజలపై విరుచుకుపడుతూ ప్రజాస్వామ్య విలువలను పరిపరి విధాలుగా పతనం చేస్తున్నారన్నారు.సభ్య సమాజంలో సర్వ మానవాళికి సమాన రక్షణ హక్కులు ఉన్నప్పుడు ప్రభుత్వాలు చూపిస్తున్న ఆదరణలో మాత్రం అట్టడుగు వర్గాలు అంతరించబడుతూ అగ్రవర్ణాలు ఆకాశమంత అభివృద్ధిని సాధిస్తున్నాయన్నారు.పార్టీలు మారుతున్న ప్రతి పనికిమాలిన బ్రోకర్ గాల్లు పతిత్తుల్లాగా చెలాయిస్తుండడం చూస్తుంటే ప్రభుత్వాల విలువలు ఏ స్థాయికి దిగజారిపోతున్నాయో ప్రభుత్వాలలో కొనసాగుతున్న నాయకులు చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న బ్రోకర్ వ్యాపారాల భూకబ్జా ముఠాలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రజారక్షణకు విరుద్ధంగా నాశనదారులను నయవంచకులను, పెంచి పోషిస్తే సమాజం పరువు ఏం కావాలని నిలదీశారు.కరెన్సీ నోట్లకు మాటలు వస్తే అక్రమ సంపాదకులను చీల్చి చెండాడేవి అన్నారు. ప్రజలు విమర్శిస్తున్నంతమాత్రాన, ప్రతిపక్షాలు విమర్శిస్తున్నంత మాత్రాన ప్రభుత్వాలకు పెద్దగా ఒరిగేదేమీ లేదన్నారు.ప్రభుత్వ వ్యవస్థలు ప్రభుత్వాల ఆధీనంలో నాయకులకు కనుసందల్లో ఊడిగం చేస్తున్నంత కాలం ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న వాళ్లపై కిరాతకమైన ఎదురుజాడులు జరుగుతూనే ఉంటాయని విశ్లేషించారు. తప్పులకు పాల్పడుతున్న నాయకుడేమో సమాజంలో దర్జాగా తిరుగుతుంటే న్యాయం కోసం ప్రశ్నించేటోళ్లు ఆగం పాలవుతున్నారన్నారు.సమాజంలో జరుగుతున్న దాడులను సామాన్యులు కాకుండా న్యాయవాదులు రాజకీయ నాయకులు సంపన్నులు పూర్తిగా వ్యతిరేకించాలన్నారు.ప్రభుత్వాలకు పాలించే చాతనవ్వకపోతే దిగిపోవాలి గాని మనుషుల మధ్య వైరుధ్యాలు పెంచి సాట్లో తౌడు పోసి కుక్కలను కొట్టుకోమన్నట్లుగా మనుషులపై విషప్రయోగాలు చేయొద్దన్నారు.నమ్మకద్రోహులు రాజ్యమేలుతే ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందన్నారు.

# పాపను సురక్షితంగా రక్షించిన పోలీస్ అధికాలు






**కిడ్నాప్ కేసును చేదించిన కాజీపేట సీఐ**
**పాపను రక్షించి మహిళను అదుపులోకి తీసుకున్నారు**

**వరంగల్ (జై భీమ్ క్రైమ్)**

కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పాప కిడ్నాప్ కేసును ఛేదించిన విధానం పట్ల కాజీపేట సీఐ తో పాటు పోలీస్ సిబ్బందిపై ప్రజలకు అపార నమ్మకం పెరిగింది. మంగళవారం కాజీపేట రైల్వే స్టేషన్ లో సాయంత్రం 6 గంటల సమయంలో మహిళ గౌరీ ఫిర్యాదు మేరకు తన ఒక నెల పైబడిన పసికందు ఆడపిల్లను కాజీపేట రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫామ్ నెంబర్ 2, 3 లపై ఉన్నటువంటి మరుగుదొడ్ల వద్ద పడుకోబెట్టి అక్కడ పనిచేస్తున్న గుర్తు తెలియని మహిళలకు అప్పగించి పాలు తెచ్చుటకు మధ్యాహ్నం 12 గంటల సమయంలో వెళ్లి తిరిగి 12 గంటల 15 ని.లకు రాగా అక్కడ మరుగుదొడ్ల వద్ద పనిచేసే మహిళ, తన పాప కనిపించడం లేదని అప్పటి నుండి ఏడుస్తూ తిరుగుతూ రైల్వే పోలీస్ కాజీపేట వారికి ఫిర్యాదు చేయగా వెంటనే కేసు నమోదు చేసి సీసీ టీవీ పూటేజీ ఆధారంగా సికింద్రాబాద్ వైపు వెళ్లే రైలు బండ్లలో వెళ్ళవచ్చునని అట్టి విషయము మరుగుదొడ్ల యజమానికి తెలుపగా అట్టి దొంగిలించిన మహిళ ఆచూకీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ 10 నెంబర్ ప్లాట్ ఫామ్ పై ఉన్నట్లు సమాచారం రాగా వెంటనే రైల్వే పోలీస్ సికింద్రాబాద్ వారికి విషయమును తెలియపరచి వారు ఇట్టి నేరం చేసిన మహిళా ప్లాట్ఫారం పై నుండి తప్పించుకొని వెలుచు ఆటో స్టాండ్ వద్ద నిలబడి ఆటో కొరకు వేచిఉండగా ఆమెను అదుపులోకి తీసుకొని కాజీపేట రైల్వే పోలీసులకు సమాచారం తెలుపగా వెంటనే కాజీపేట రైల్వే పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఉపేందర్ హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ రజితలు వెంటనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు ఐదు గంటలకు చేరుకొని అట్టి నేరస్తురాలు అయినటువంటి చింతల స్వప్న, ఒక నెల పైబడినటువంటి ఆడపిల్ల అదుపులోకి తీసుకొని కాజీపేట రైల్వే స్టేషన్ కు తీసుకొని వచ్చి పంచనామా నిర్వహించి నేరస్తురాలని కోర్టు నందు హాజరు పరచారు. ఒక నెల పైబడిన ఆడ పసిపాపను 11 గంటల సమయంలో పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ హెచ్ఓ కాజీపేట రైల్వే పోలీస్ యు.ఉపేందర్, హెడ్ కానిస్టేబుల్, అతని బృందాన్ని జి.చందన దీప్తి ఐపీఎస్,ఎస్పి, టి.కృపాకర్ డి.ఎస్.పి కాజీపేట,వడ్డే.నరేష్ కుమార్ రైల్వే ఇన్స్పెక్టర్ కాజిపేట్ ను అభినందించారు.

# క్రైమ్స్ ఏసిపిగా బాధ్యతలు చేపట్టిన సదయ్య

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ నూతన ఏసిపిగా నియమించబడిన సదయ్య క్రైమ్ ఏసీపీగా వరంగల్ కమీషనరేట్ లో బాధ్యతలు చేపట్టారు. సిఐడి విభాగంలో పనిచేస్తూ బదిలీపై వచ్చిన సదయ్య గతంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలో వివిధ హెూదాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించారు.

## ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలనే సదుద్దేశంతో ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు

**హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అరుణ్ కుమార్**



**కరీంనగర్ జిల్లా (సైదాపూర్) జై భీమ్ న్యూస్**

చట్ట విరుద్ధ పనులు చేయరాదని, చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అరుణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలం లోని వెన్నంపల్లి గ్రామంలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు మండల సేవా సమితి హుజురాబాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలనే సదుద్దేశంతో ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయ విజ్ఞానం అందించేందుకే ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని,ప్రతి ఒక్కరూ ఇట్టి సదస్సులను సదస్సుల్లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మనిషి పుట్టినప్పుడు బర్త్ సర్టిఫికేట్, చనిపోతే డెత్ సర్టిఫికెట్ ఎలాగో అలాగే,ప్రతి పనికి ఒక చట్టం ఉంటుందని, చట్టం పరిధిలోనే పనిచేయాలని,భారత రాజ్యాంగంలో సుమారు 1500 రకాల చట్టాలు ఉన్నాయని తెలిపారు.ఒక చట్టం ఒక సమస్యకు ఉంటుందని,చట్టంలో ఐపీసీ నుండి బీఎన్ఎస్ గా మార్చడం జరిగిందని తెలియజేశారు. ప్రతి ఒక్కరు చట్ట పరిధిలోని లోబడి ఉండాలని చట్టవిరుద్ధ పనులు చేయకూడదని తెలియజేశారు.ఏదైనా సమస్య ఉంటే కోర్టువారికి తెల్ల రేషన్ కార్డుతో దరఖాస్తు చేసుకుంటే ఉచిత న్యాయవాదిని నియమించడం జరుగుతుందన్నారు. ఇంకేదైన సమస్యలు ఉంటే సంబంధిత న్యాయవాదిని కలవాలని కోరారు. అనవసరంగా 100 డయల్ చేయవద్దు పోలీసులకు సహకరించాలి. సైబర్ క్రైం,నేరాల పట్ల ఉద్యోగస్తులు, రైతులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ అన్నారు. గ్రామాల నుండి చీటికి మాటికి 100 డయల్ చేయరాదని,18ఏళ్లు దాటని యువకులు లైసెన్స్ లేకుండా రోడ్లపై ఇష్టానుసారంగా నడపడం వల్ల అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనికి కారణమైన యువకులు,వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. భూ తగాదాలు తదితర కేసుల యొక్క చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటీవల యువతీ అత్యధికంగా చెలరేగుతున్న డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు లోనుకాకుండా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు దిశానిర్దేశం చేశారు.గంజాయి,డ్రగ్స్ కేసులలో నేరం నమోదవుతే కఠిన పరమైన శిక్షలు తప్పవని తెలిపారు. అనంతరం ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్ తోపాటు ఎస్సై భార్గవ్, లోక్ అదాలత్ సభ్యులు అందె వేంకటేశ్వరరావు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మారుపాక తిరుపతి, బార్ అసోసియేషన్ స్పోర్ట్స్, కల్చరల్ బాను కిరణ్, బార్ అసోసియేషన్ కోశాధికారి బాగోతం కుమారస్వామి,న్యాయవాది గుంటి హరిహరన్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు సారబుడ్ల రాజిరెడ్డి, డైరెక్టర్ మొల్గూరి సంపత్, ఎస్.డబ్ల్యూ.ఎఫ్. మొల్గూరి రాజయ్య, మొల్గూరి ఐలయ్య, మొల్గూరి రవిందర్, సంఘాల రమేశ్, మొల్గూరి కోమురయ్య, దప్పు శ్రీనివాస్, అంకూస్,మిడిదొడ్డి శ్రీనివాస్, మారుపాక ప్రణయ్, మారుపాక సుమన్, మారుపాక స్వరూప, మొల్గూరి అశోక్, మహిళలు,రైతులు పాల్గొన్నారు.

# సత్తా అంటే జగన్‌ను తిట్టడం కాదు

**సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు**
**సత్తా అంటే సూపర్ సిక్స్ హామీల అమలు**
**ఎవరి ఇంటికైనా వెళ్లి హామీల గురించి అడగ గలరా**
**మహానాడుపై జగన్ సూటి ప్రశ్న**

**అమరావతి,మే28(జై భీమ్ న్యూస్):**

కడప వేదికగా టీడీపీ మహానాడు జరుగుతోన్న వేళ.. ఆ పసుపు పండుగపై వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. మహానాడు పెద్ద డ్రామాగా అభివర్ణించిన ఆయన.. దమ్ముంటే కడపలో మహానాడు పెట్టడంకాదు...రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి తాము ఈ పనిచేశామని టీడీపీ వాళ్లు ధైర్యంగా చెప్పుకోగలరా..అని ప్రశ్నించారు. టీడీపీ వాళ్లు ఇచ్చిన మేనిఫెస్టోలు, బాండ్లు, కరపత్రాలు ఇప్పటికీ ప్రతి ఇంట్లో ఉన్నాయి.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తారని పేర్కొన్నారు. చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నాడు.. టీడీపీ తెలుగు డ్రామా పార్టీ అంటూ కొత్త నిర్వచనం చెప్పారు.. సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు.. ఇచ్చిన హామీలు నెరవేర్చడం నిజమైన సత్తా అవుతుంది.. కడపలో మహానాడు పెట్టి.. జగన్‌ను తిట్టడం సత్తా ఎలా అవుతుందని నిలదీశారు. రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో అందరూ చూస్తున్నారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. చంద్రబాబు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు జగన్.. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్ని–కై–న ప్రజాప్రతినిధులను ప్రలోభ పెట్టి, బెదిరించి, భయపెట్టి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.. చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలని అని విమర్శించారు.. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చి ఆదాయాలు తగ్గి, ఖర్చులు పెరిగి, తీవ్ర సంక్షోభం ఉన్నా.. ఏరోజు కూడా వాటిని సాకులుగా చూపించలేదు.. ప్రజలకు చేయాల్సిన మేలు చేయకుండా పక్కనపెట్టలేదు.. ఎన్ని సమస్యలున్నా ప్రజలకు సంతోషంగా మేలు చేశాం.. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని కూడా నెరవేర్చాం.. సీఎం కార్యాలయం నుంచి ప్రతి కార్యాలయంలోనూ కూడా మేనిఫెస్టో పెట్టాం.. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ దాన్ని అమలు చేసేట్టు–గా చేశాం.. 99శాతం హామీలను అమలు చేశాం.. అంత గొప్పగా ప్రజలకు మేలు చేశాం.. అందుకనే అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశామని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

# పార్టీలో నిజమైన కార్యకర్తలే సుప్రీం

**కార్యకర్తలే అధినేతలుగా మహానాడు**
**కోవర్టు రాజకీయాలు సహించేది లేదు**
**వైఎస్ వివేకా హత్యలో నన్నే మోసం చేయాలని చూశారు**
**మహానాడు రెండోరోజు ప్రసంగంలో చంద్రబాబు**

**కడప,మే28(జై భీమ్ న్యూస్):**

కార్యకర్తలే నా హై కమాండ్.. వారే సుప్రీం అని టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీలో వారికే పెద్దపీట అన్నారు. టీడీపీ మహానాడులో రెండో రోజు ఆయన మాట్లాడుతూ.. మళ్లీ జన్మ ఉంటే తెలుగు గడ్డపై పుడతా అన్నారు.. కార్యకర్త నా హై కామాండ్.. కార్యకర్తె నా సుప్రీం అని స్పష్టం చేశారు.. తొలిసారిగా 65 మంది యువతకు సీట్లు ఇచ్చాం... ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలిచారని గుర్తుచేశారు.. లోకేష్ 6 శాసనాలు ప్రవేశ పెట్టారు.. ఆయనకు ఉన్న నాలెడ్జితో మంచి ఆలోచనలు చేస్తున్నారు.. టీడీపీ కొత్తతరహా పరిపాలనకు శ్రీకారం చుట్టింది.. ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయం తీసుకుంటున్నాం అన్నారు.. కార్యకర్తలే అధినేతలుగా మహానాడు నిర్వహిస్తున్నాం.. కొన్ని నియోజకవర్గాల్లో ఓడినా మెజార్టీ వచ్చిందని వెల్లడించారు.. ఇక, గుండె పోటుతో వివేకానంద రెడ్డి మృతి చెందారు... ఆ నాడు నేనుకూడా నమ్మాను.. గొడ్డలితో నరకడం వల్ల మెదడు కూడా బయటకు వచ్చినా దాచారు అంటూ వైఎస్ వివేకా హత్య కేసుపై చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఆ రోజు సాయంత్రానికి అనేక మలుపులు తిప్పింది ఎవరో మీకు తెలుసు... మరుసటి రోజు నారాసుర రక్త చరిత్ర అని రాశారని ఫైర్ అయ్యారు. వివేకా హత్య కేసు విషయంలో నాలాంటి నాయకుణ్నే మోసం చేయగలిగారు. గుండెపోటుతో వివేకా చనిపోయారని ప్రచారం చేశారు.. అందరిలా నేనూ నమ్మాను. సాయంత్రానికి గొడ్డలిపోటు– విషయం బయటకి వచ్చింది. నాపై నెపం వేసేందుకు దుష్ప్రచారాలు చేశారని చంద్రబాబు మండిపడ్డారు.అయితే, మన దగ్గర ఉండే కొందరు కోవర్టు రాజకీయాలు చేస్తున్నారు.. తప్పులు చేసే ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.. నేరస్తులు ఖబడ్దార్.. నా వద్ద మీ ఆగడాలు సాగవు.. కోవర్టులతో రాజకీయాలు చేస్తే ఉరుకోను అని వార్నింగ్ ఇచ్చారు.. కోవర్టుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పార్టీ నేతలకు సూచించారు సీఎం చంద్రబాబు.. పార్టీలోకి వలస పక్షులు వస్తాయ్.. పోతాయ్.. నిజమైన కార్యకర్త శాశ్వతంగా ఉంటాడని తెదేపా చంద్రబాబు అన్నారు. నేరస్థులు చేసే కనికట్టు– మాయపై అందరూ అప్రమత్తంగా ఉండాలి. కోవర్టులను పార్టీలోకి పంపాలనుకుంటే మీ ఆటలు సాగవు. సోషల్ మీడియాలో ఆడబిడ్డలపై దుష్ప్రచారాలు చేస్తే సహించం. ఆడబిడ్డలపై అసభ్యంగా ప్రవర్తించే వారికి అదే చివరి రోజు అవుతుందని చంద్రబాబు అన్నారు.

# సంపాదకీయం

# హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రగామి పృథ్వీరాజ్

పృథ్వీరాజ్ కపూర్ భారతీయ థియేటర్ కు ఆద్యుడు. హిందీ సినీ పరిశ్రమలో పేరొందిన నటుడు. కపూర్ వంశ పితామహుడు, ఆయనకు సంబంధించి ఐదు తరాలు హిందీ సినిమా రంగం (బాలీవుడ్) లో నటించడం విశేషం. పృథ్వీరాజ్ 1906, నవంబరు 3న పాకిస్తాన్ లోని లయాల్‌పూర్ వద్ద (ఇప్పుడు ఫైసలాబాద్) ఉన్న సముంద్రీలో మధ్య తరగతి, హిందూ ఖత్రి కుటుంబంలో జన్మించాడు. పృథ్వీరాజ్ పంజాబీ, హిందీ భాషలు మాట్లాడేవాడు. కపూర్ కుటుంబం పంజాబీ హిందూ మూలానికి చెందిన కుటుంబం. పృథ్వీరాజ్ కపూర్ ఈ కుటుంబం నుంచి మొట్టమొదటి సినిమా నటుడు. పాకిస్థానీ పంజాబ్ లోని సముంద్రి పట్టణంలో 1906లో జన్మించారు పృథ్వీరాజ్. ఆయన తండ్రి బసవేశ్వరనాథ్ కపూర్ పేష్వార్ లో భారత ఇంపీరియల్ పోలీస్ శాఖలో పోలీసు అధికారిగా పనిచేశాడు. పృథ్వీరాజ్ తాత సముంద్రి పట్టణానికి తహశీల్దారుగా వ్యవహరించేవారు. తన స్వస్థలమైన లిల్లాపూర్, పెషావర్లలో థియేటర్ ఆర్టిస్ట్ గా తన నటనా వృత్తిని ప్రారంభించాడు. 1928 లో, పృథ్వీరాజ్ తన అత్త నుండి అరువు తెచ్చుకున్న కొంత డబ్బుతో బొంబాయికి (ఇప్పుడు ముంబై) వెళ్లి ఇంపీరియల్ ఫిల్మ్స్ కంపెనీలో చేరాడు. సంస్థలో సినిమాల్లో చిన్న పాత్రలు చేయడం ప్రారంభించాడు. 1929 లో కపూర్ తన మూడవ చిత్రం సినిమా గర్ల్ లో మొదటి ప్రధాన పాత్రను పొందాడు. దో ధారి తల్వార్ , షేర్-ఎ-అరా బి మరియు ప్రిన్స్ విజయ కుమార్ వంటి తొమ్మిది నిశ్శబ్ద చిత్రాలలో పృథ్వీరాజ్ నటించాడు. 1931 లో, భారత దేశంలో మొట్టమొదటి టాకీ, "ఆలం అరా" విడుదలైంది. ఆ చారిత్రక చిత్రంలో కపూర్ సహాయక పాత్ర పోషించాడు. ప్రఖ్యాత థియేటర్ నటుడిగా, పృథ్వీరాజ్ బ్రిటిష్ ప్లేహౌస్ అయిన గ్రాంట్ ఆండర్సన్ థియేటర్ కంపెనీలో చేరాడు. ఆయన చేరిన వెంటనే కంపెనీ ఇంగ్లాండ్ కు మారింది. 1946 లో, పృథ్వీరాజ్ కపూర్ పృథ్వీ థియేటర్స్ అనే థియేటర్ సంస్థను స్థాపించాడు, పృథ్వీరాజ్ పృథ్వీ థియేటర్లలో పెట్టుబడులు పెట్టాడు, ఇది భారతదేశం అంతటా చిరస్మరణీయమైన ప్రదర్శనలను అందించింది. ఆ నాటకాలు అత్యంత ప్రభావవంతమైనవి. భారత స్వాతంత్ర్య ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడానికి యువతను ప్రేరేపించాయి. 16 సంవత్సరాల కాలంలో థియేటర్ 2,662 ప్రదర్శనలను ప్రదర్శించింది. ఇందులో పృథ్వీరాజ్ ప్రధాన నటుడిగా నటించాడు. 1996 లో, థియేటర్ యొక్క గోల్డెన్ జూబ్లీలో, ఇండియన్ పోస్ట్ రెండు రూపాయల పోస్టల్ స్టాంప్‌ను జారీ చేసింది. భారతీయ సినిమా 100 సంవత్సరాల సందర్భంగా, మరొక తపాలా బిళ్ళను ఇండియా పోస్ట్ 3 మే 2013 న విడుదల చేసింది. ఆయన ప్రసిద్ధ నాటకాల్లో ఒకటైన ఒక ముస్లిం మరియు హిందూ స్నేహితుడి కథ, 13 ఏప్రిల్ 1947 న ప్రారంభమైన "పఠాన్" నాటకం. అది ముంబైలో దాదాపు 600 సార్లు వేదికపై ప్రదర్శించ బడింది. 1950 దశాబ్దం చివరి నాటికి, ట్రావెలింగ్ థియేటర్ యుగం, సినిమా ప్రభావ కారణంగా అంతిమ దశకు చేరుకుంది. క్రమంగా పృథ్వీ థియేటర్ కార్యకలాపాలను నిలిపి వేసాడు. తన సొంత కుమారులతో సహా చిత్ర నిర్మాతల నుండి అప్పుడప్పుడు ఆఫర్లను అంగీకరించాడు. తన కుమారుడు రాజ్ కపూర్ తో కలిసి 1951 చిత్రం అవారాలో కనిపించాడు. తరువాత, పృథ్వీ థియేటర్ ఇండియన్ షేక్స్పియర్ థియేటర్ సంస్థ "షేక్స్పియెర్నా" తో విలీనం అయ్యింది. సంస్థ 5 నవంబర్ 1978 న ముంబైలో పృథ్వీ థియేటర్ ప్రారంభోత్సవంతో శాశ్వత గృహాన్ని పొందింది. ఆయన చిత్రాలలో ఒకటి, కల్ ఆజ్ అవుర్ కల్ , కపూర్ కుటుంబానికి చెందిన మూడు తరాలు - కుమారుడు రాజ్ కపూర్, మనవడు రణధీర్ కపూర్ మరియు పృథ్వీరాజ్. పృథ్వీరాజ్ తండ్రి, దేవాన్ బాషేశ్వర్నాథ్ కపూర్ కూడా రాజ్ కపూర్ చిత్రం అవారాలో అతిథి పాత్రలో నటించారు.పృథ్వీరాజ్ ముగ్గురు కుమారులు రాజ్ కపూర్, షమ్మీ కపూర్, శశి కపూర్ లు గొప్ప నటులే. భారతీయ సినిమా చరిత్రలో రాజ్ కపూర్ ను "ది గ్రేటెస్ట్ షోమాన్"గా అభివర్ణిస్తారు. రాజ్ కపూర్ బాలీవుడ్ లో ప్రసిద్ధ నటుడే గాక, నిర్మాత, దర్శకునిగా కూడా మంచి కృషి చేశాడు. రాజ్ కపూర్ కుమారులు రణధీర్ కపూర్, రిషి కపూర్ లు బాలీవుడ్ లో మంచి నటులుగా గుర్తింపు తెచ్చుకోగా, చిన్న కుమారుడు రాజీవ్ కపూర్ మాత్రం అంతగా రాణించలేదు. శశి కపూర్ కుమార్తె సంజన కపూర్ కూడా నటిగా మంచి గుర్తింపే తెచ్చుకున్నది. కానీ ఆమె చాలా తక్కువ సినిమాల్లో నటించింది. రణధీర్ కపూర్ నటి బబితాను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు కరిష్మా కపూర్, కరీనా కపూర్. ఇద్దరు బాలీవుడ్ లో బాగా రాణించినవారే. కరీనా మాత్రం ఇప్పటికి టాప్ హీరోయిన్ గా కొనసాగుతున్నది. రిషి కపూర్ నటి నీతూ సింగ్ ను వివాహం చేసుకున్నాడు. రణబీర్ కపూర్ వీరి కుమారుడే. బాలీవుడ్ లో అగ్ర కథానాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందాడు రణబీర్.రాజకపూర్ కూతురు రితుకపూర్, రంజన్ నందల కుమారుడు నిఖిల్ నంద- అమితాబ్ బచ్చన్, జయ బచ్చన్ ల కుమార్తె శ్వేత బచ్చన్ ను వివాహం చేసుకున్నాడు. అలా కపూర్ కుటుంబం భారత దేశంలో ఐదు తరాల సినీ కళాకారులను కలిగి ఉన్న ఏకైక కుటుంబంగా మిగిలి పోయింది.. ఆలం ఆరా (1931) (భారత మొదటి టాకీ సినిమా)బీ విద్యాపతి (1937)బీ సికందర్ (1941)బీ ఆవారా (1951)బీ ఆనంద్ మఠ్ (1952)బీ పర్దేశీ (1957)బీ మొఘల్ ఎ ఆజం (1960) (అక్బర్ చక్రవర్తి పాత్ర)బీ జిందగీ (1964)బీ ధాకూ మంగళ్.సింగ్ (1966)బీ హీర్ రాంఝా (1970)బీ కల్ ఆజ్ ఔర్ కల్ (1971)బీ సాక్షాత్కార - (కన్నడ) (1971)బీ తదితరాల్లో భిన్నమైన పాత్రలలో ప్రతిభ కనబరిచిన నటునిగా గుర్తింపు పొందాడు. ఆయన పంజాబీ చిత్రాలలో నానక్ దుఖియా సబ్ సంసార్ (1970) మరియు మేలే మిత్రాన్ దే (1972) లలో కూడా నటించాడు. మొఘల్ ఎ ఆజం (1960)లో అక్బర్ పాత్ర మరువ లేనిది. 1954 లో ఆయనకు సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ , మరియు 1969 లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డులను ప్రదానం చేసింది. ఎనిమిదేళ్ల పాటు నామినేటెడ్ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగాడు. 1972 మే 29న (వయసు 70) మరణించాడు. పృథ్వీరాజ్ కు కుమారులు షంషేర్ రాజ్ (షమ్మీ) మరియు బల్బీర్ రాజ్ (శశి) (వారు ప్రసిద్ధ నటులు, చిత్ర నిర్మాతలుగా మారారు), కుమార్తె ఉర్మిలా సియాల్. ఆయన 1949%-% రాష్ట్రపతి మెడల్‌బీ 1954%-% సంగీత నాటక అకాడమీబీ ఫెలోషిప్. (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1956- సంగీత నాటక అకాడమీ అవార్డు (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1969%-% భారత ప్రభుత్వం నుండి పద్మభూషణ్ అవార్డులను అందు కున్నారు. ఆయనకు మరణానంతరం 1971 సంవత్సరానికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది.

## ఉక్రెయిన్ డ్రోన్ల దాడిని అడ్డుకున్నాం

రష్యాపై ఉక్రెయిన్ పెద్దయెత్తున జరిపిన డ్రోన్ల దాడిని తాము ఎదుర్కొన్నామని రష్యన్ అధికారులు బుధవారం తెలిపారు. దీని కోసం రెండు మాస్కో విమానాశ్రయాలోని విమానాలను నిలిపివేయవలసి వచ్చిందని పేర్కొన్నారు. మంగళవారం అర్ధరాత్రి వరకు మూడు గంటల్లో ఆరు వేర్వేరు ప్రాంతాలలో 112 ఉక్రేనియిన్ డ్రోన్‌లను "ధ్వంసం చేసి అడ్డగించినట్లు" రక్షణ మంత్రిత్వ శాఖ టెలిగ్రామ్ పోస్ట్ ద్వారా తెలిపింది. రష్యా రాజధాని వైపు వెళుతున్న 12 డ్రోన్‌లను కాల్చివేసినట్లు మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ టెలిగ్రామ్‌లో పేర్కొన్నారు. దాదాపు 59 బ్రయాన్స్క్ నైరుతి ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. మరికొన్నింటిని కుర్స్క్, బెల్గోరోడ్, తులా, ఓరియోల్, కలుగ ప్రాంతాలపై కాల్పులు జరిపారని పేర్కొన్నారు. చాలా రోజులుగా ఉక్రేనియిన్ డ్రోన్ దాడులకు పాల్పడుతుందని, అయితే ఇంత తక్కువ సమయంలో పెద్దయెత్తున దాడి చేయడం ఇదేనని రష్యన్ సైన్యం ప్రకటించింది. సరిహద్దు నుండి వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న మాస్కో దాడికి గురికాలేదని, అయినా మాస్కో విమానాశ్రయాల నుండి విమానాలను మళ్లించవలసి వచ్చిందని అధికారులు వెల్లడించారు.

# ముందే రగిలిన ఎన్నికల వేడి

బీహార్ 18వ శాసనసభకు వచ్చే అక్టోబర్ - నవంబర్‌లో జరిగే ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు సమాయత్తమై అప్పుడే రణభేరి మ్రోగించాయి. భారత్‌లో 13.1 కోట్ల జనాభాతో రెండో పెద్ద రాష్ట్రంగా ఉన్న బీహార్‌లో సామాజిక న్యాయం, కులాల ప్రభావం అధికం. ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాద స్థావరాల విధ్వంసానికి దాడులు జరిపిన తర్వాత నేరుగా బీహార్‌కు వచ్చి మధుబని బహిరంగసభలో ప్రసంగించారు. మళ్ళీ ఈ నెల 29-, 30వ తేదీలలో బీహార్‌లో పర్యటించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నారు. దీనిని శాసనసభ ఎన్నికలకు ప్రధాని మోడీ ఎంతో ప్రాధాన్యం ఇస్తున్న సంగతి స్పష్టమవుతోంది. ఆర్‌జెడి అధినేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ కూడా శాసనసభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని సంప్రదాయంగా మద్దతు ఇచ్చే యాదవ, ముస్లిం వర్గాలనేగాక మహిళలు, వ్యాపారులు, అత్యంత వెనుకబడిన వర్గాలను మహా కూటమి వైపు ఆకట్టుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల పాట్నాలో ఆర్‌జెడి ఇబిసి విభాగం ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తూ నితీశ్ కుమార్ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ పాలనలో అత్యంత వెనుకబడిన కులాల వారెవరూ బాగుపడలేదని, బాగుపపడింది కుటుంబమేనని నిప్పులు చెరిగారు. ఇబిసిలు బాగుపడాలి అంటే మహాకూటమిని అధికారంలోకి తెచ్చి తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలని వక్తలు పిలుపు ఇచ్చా రు. ఇబిసిలకు భద్రత, గౌరవం, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, నేరాల నుండి, నేరస్థుల నుండి రక్షణ కల్పిస్తామని, అవమా నించిన వారిని కఠినంగా శిక్షిస్తామని తేజస్వి హామీ ఇచ్చారు. తన తండ్రి లాలూప్రసాద్ యాదవ్ ఆటవిక పాలన సాగించారని, శాంతి భద్రతలు లేవనే విమర్శలను తిప్పికొడుతూ సామాజిక న్యాయం జరిగింది ఆర్‌జెడి పాలనలోనేనని తేజస్వి గుర్తుచేశారు. ఆర్‌జెడికి దూరంగా ఉన్న అగ్రవర్ణాలను కూడా ఆకట్టుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఏప్రిల్ నెలాఖరున పాట్నాలో వైశ్యుల భారీ ర్యాలీ నిర్వహించారు. 16వ శతాబ్దినాటి వైశ్య ప్రముఖనేత భామాషా జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించి తేజస్వి వైశ్యులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. వైశ్యులు ఎంతో పరిశ్రమించి ఎన్నో సంస్థలు స్థాపించి వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ బీహార్ పురోభివృద్ధికి తోడ్పడుతున్నారని తేజస్వి కొనియాడారు. 2022 ఆగస్టు నుండి 2024 ఆగస్టు వరకు తాను బీహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నపుడు రూ. 50 వేల కోట్ల కొత్త పెట్టుబడులు తెచ్చి లక్షలాది ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని తేజస్వి గుర్తు చేశారు. 2020 శాసన సభ ఎన్నికల్లో హోరాహోరీగా తలపడినా బిసిలు అధికంగా ఉన్న 15 స్థానాలను ఆర్‌జెడి కోల్పోయింది. అందుకే సంప్రదాయ ఓటర్లు గాక ఇతర సామాజిక వర్గాల మద్దతును కూడగట్టుకుంటేనే విజయం సాధ్యమనే వాస్తవాన్ని గుర్తించి తేజస్వి ఇబిసిలు, అగ్రవర్ణాలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల ఆర్‌జెడికి ఓటు బ్యాంకుగా ఉన్న యాదవ ముస్లిం వర్గాల్లో అసంతృప్తి రేగుతుందేమో ననే ఆందోళన పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. అదీగాక తేజస్వి మొదట మహాకూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్ తదితర పార్టీల మధ్య ఈ అంశాలపైనేగాక సీట్ల పంపిణీలో ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంది. బీహార్‌లో అంత బలం లేని కాంగ్రెస్ పార్టీ పట్టుపట్టి 70 స్థానాలు తీసుకుని వాటిలో కేవలం 19 స్థానాల్లో గెలుపొందిన ది. కాగా సిపిఎంఎల్ పార్టీ 19 స్థానాల్లో పోటీచేసి 12 స్థానాలు గెలిచి సత్తా చాటింది. ఒకప్పుడు బీహార్‌లో గణనీయంగా బలం కలిగిన సిపిఐ ప్రాభవం కోల్పోయినా 2 స్థానాలు, సిపిఎం 2 స్థానాలు, ఒక స్వతంత్రుడు గెలిచారు. గత ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమిలో ఉండి 13 స్థానాలకు పోటీ చేసిన వికాస్ శీలు ఇన్ సాన పార్టీ ఈసారి మహా కూటమిలో చేరినందున ఆ పార్టీకి నాలుగైదు స్థానాలు అయినా ఇవ్వక తప్పదు. కాంగ్రెస్ పోటీ చేసే స్థానాలను 50కి తగ్గించు కోవాలని ఒప్పించడం తేజస్వికి సవాలే. 2020 ఎన్నికలలో బిజెపి, జెడియు పార్టీలు ఎన్‌డిఎగా పోటీ చేసి 125 స్థానాలు గెలిచి మళ్ళీ నితీష్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మహా కూటమి 110 స్థానాలు గెలవగా అందులో 144 స్థానాలకు పోటీ చేసిన ఆర్‌జెడి 75 స్థానాలు గెలిచి తేజస్వి ప్రతిపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఎన్‌డిఎకు 37.26 శాతం ఓట్లు రాగా, మహా కూటమికి 37.23 శాతం ఓటు అంటే కేవలం 0.3 మాత్రమే తక్కువగా వచ్చాయి. బిజెపికి 19.46 శాతం, మజ్లిస్ పార్టీ ఉత్తర బీహార్ 'సీమాంచల్ ప్రాంతంలో పోటీ చేసి 5 స్థానాలు గెలిచి మహా కూటమిని దెబ్బతీసి ఎన్‌డిఎ గెలిచేలా చేసింది చిరాగ్ పా స్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ సొంతంగా 54 స్థానాల్లో బరిలోకి దిగి 25 స్థానాల్లో జెడియు గెలుపును దెబ్బతీసింది. జెడియును తగ్గించడానికి ఇది కమలనాథులు పన్నిన కుతంత్రం అనే విమర్శలు గమనార్హం. అందుకే జెడియు స్థానాలు 43కు తగ్గాయి. ఇన్నాళ్లూ దూరంగా ఉన్న నితీశ్ కుమారుడు నిశాంత్ ఇప్పుడు తన తండ్రికి ముఖ్యమంత్రిగా మరో అవకాశం ఇవ్వాలని మోడీని కోరుతున్నారు. ఈసారి గెలిస్తే బిజెపికే ముఖ్యమంత్రి పదవి అని కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. నితీశ్ కుమార్‌కు కేంద్రంలో పదవి ఇచ్చి బిజెపి నేతకు సిఎం పదవి ఇస్తారని అంటున్నారు. అది నిజం కాకపోతే 35 యేళ్ళ తేజస్వి కి, 73 యేళ్ల నితీశ్ కు పోటీ జరిగితే బీహార్ ప్రజలు ఎవరిని గెలిపిస్తారు అనేది ఆసక్తికరంగా ఉంది. బీహార్ సామాజిక స్వరూ పాన్ని పరిశీలిస్తే అగ్రవర్ణాలు 16 శాతం కాగా, బిసిలు 27 శాతం, అత్యంత వెనుకబడిన తరగతుల వారు 36 శాతం, దళితులు దాదాపు 20 శాతం, ముస్లింలు 17 శాతం, యాదవ్‌లు 14 శాతం ఉన్నారు. బీహార్‌లో నెలకు 6 వేల కంటే ఆదాయం గలవారు 34 శాతం ఉన్నారు. చంద్రగుప్తుడు, అశోకుడు యేలిన మౌర్యసామ్రాజ్య వైభవం, గౌతమ బుద్ధుడు, వర్ధమాన మహావీరుడు వంటి మహాత్ములు జన్మించిన పుణ్యభూమి, ఒకప్పుడు నలందా వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు యెంతో వైభవంగా విల'సిల్లిన' చారిత్రక భూమి స్వాతంత్ర్యం లభించి 77 ఏళ్లు గడిచినా ఇంకా వెనుకబడి ఉండటం విచారకరం. అపార మానవ వనరుల వినియోగానికి కులమత ,ప్రాంతీయ ధోరణులు లేకుండా అభివృద్ధే ఏకోన్ముఖంగా. నడిపే దక్షత గల నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం.

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్

హైదరాబాద్,మే28(జై భీమ్ న్యూస్):

గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు-.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు.వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.

# కన్నడ రెబల్ స్టార్ అంబరీష్

అంబరీష్ (1952 మే 29 - 2018 నవంబర్ 24) సినిమా నటుడు, రాజకీయ నాయకుడు. కన్నడ సూపర్‌స్టార్, రెబల్ స్టార్. అంబరీష్ అసలు పేరు మాలవల్లి హుచ్చే గౌడ్ అమర్నాథ్. ఆయన 1952 మే 29వ తేదీన మైసూర్ స్టేట్ (ప్రస్తుత కర్ణాటక రాష్ట్రం), మండ్య జిల్లా, దొడ్డ రాశినకెరే గ్రామంలో హుచ్చె గౌడ, పద్మమ్మ దంపతుల ఏడుగురు సంతానంలో ఆరవ వాడిగా జన్మించాడు. ఆయన పోషించిన పాత్రలకు గాను రెబెల్ స్టార్‌గా పేరు పొందాడు. ఆయనకు మాండ్యా మనిషి అనే ముద్దు పేరు ఉంది. అమర్‌నాథ్ ప్రాథమిక విద్యా భ్యాసం మండ్య పట్టణంలో జరిగింది. మైసూరులో ఉన్నత విద్యాభ్యాసం చేశాడు. సినిమాల్లో మొదటగా ప్రతినాయక పాత్రలు పోషించి తర్వాత కథానాయకుడిగా మారి సుమారు ఐదు దశాబ్దాల పాటు సినీ రంగంలో ఉన్న ఆయన 200కు పైగా చిత్రాల్లో నటించారు. పలు తెలుగు సినిమాల్లోనూ కీలకపాత్రలు పోషించారు. ఆయన చివరి సినిమా 'అంబి నింగే వయస్సాయ్తో' సైతం బాక్సాఫీసు వద్ద కలెక్షన్లు కురిపించింది. ప్రముఖ కన్నడ చలనచిత్ర దర్శకుడు పుట్టణ్ణ కనగాళ్ తన నాగరహావు చిత్రానికి ప్రతినాయకుని పాత్రకు సరైన నూతన నటుని కోసం వెదుకుతూ అంబరీష్‌ను ఎంపిక చేశాడు. ఆవిధంగా అంబరీష్ 1972 తొలి సారిగా సినిమాలలో అడుగు పెట్టాడు. ఇదే నాగరహావు చిత్రం ద్వారా విష్ణువర్ధన్ కథా నాయకునిగా పరిచయ మయ్యాడు. అప్పటి నుండి అంబరీష్ అనేక కన్నడ, తమిళ, మలయాళ, తెలుగు, హిందీ చిత్రాలలో నటించాడు. ఇతడు అత్యధిక సినిమాలలో నటించి రాజ్‌కుమార్ (206 చిత్రాలు), విష్ణువర్ధన్ (230 చిత్రాలు)ల రికార్డును బద్దలు చేశాడు. చక్రవ్యూహ, నాగరాహువు, రంగనాయకీ, మసండ హూవు, గండు బేరుండ' వంటి పలు ప్రఖ్యాత ప్రేక్షక, అభిమానుల ఆదరణ పొందిన సినిమాలు ఆయన ఫిల్మోగ్రఫీలో ఉన్నాయి. చిరంజీవి 'శ్రీమంజునాథ' సినిమాలో మహరాజు పాత్రలో అంబరీష్ కనిపించాడు. ఆ చిత్రం తెలుగు, కన్నడ భాషల్లో తెరకెక్కింది. అంబరీష్, ప్రముఖ తెలుగు నటి సుమలత హీరో హీరోయిన్లుగా 'ఆహుతి, అవతార పురుషా, శ్రీమంజునాథ, కళ్లరాలై హూవగీ' తదితర సినిమాల్లో నటించారు. వీరి పరిచయం ప్రేమగా మారడంతో 1992లో సుమలత అంబరీశ్ వివాహం చేసుకున్నారు. వారి కుమారుడు అభిషేక్ గౌడ కూడా సినిమా నటుడే. 1994 లో అంబరీష్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. నటనకు స్వస్తి చెప్పిన ఆయన కన్నడ రాజకీయాల్లో కీలక పాత్రను పోషించాడు. కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలు అందించాడు.1996 ఎన్నికల్లో పార్టీ టెకెట్ దక్కక పోవడంతో జనతాదళ్ పార్టీలో చేరి 1998 నుంచి మండ్య నియోజక వర్గం నుండి ఎన్నిక య్యాడు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీలో చేరి రెండు పర్యాయాలు మాండ్య లోక్‌సభ నియోజకవర్గం నుంచి గెలుపొందాడు. 1998 నుంచి 2009 వరకు లోకసభ సభ్యుడిగా కొనసాగారు. 2006 నుంచి 2008 వరకు14వ లోక్‌సభలో కేంద్రమంత్రి వర్గంలో సమాచార శాఖా మంత్రిగా కొనసాగారు. కావేరి జలాల విషయంలో నిరసనగా తన పదవికి రాజీనామా చేశాడు. 2009లో సాదరణ ఎన్నికల్లో పరాజయం పాలయ్యాడు. 2013 ఎన్నికల్లో శాసనసభకు ఎన్నికైన అంబరీష్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు. అనారోగ్యం కారణంగా తర్వాతి ఎన్నికలలో పోటీ చేయలేదు. సహాయం కోసం వచ్చే ఎవరినీ అంబరీష్ వట్టి చేతులతో పంపేవాడు కాదనీ, సాయం చేసి, ధైర్యం నింపేవారని చెప్పేవారు. కన్నడ ఇండస్ట్రీ 'ట్రబుల్ షూటర్' అనే పేరుని గడించాడు. ఇండస్ట్రీలో ఎటువంటి మనస్పర్థలు ఏర్పడినా, చిన్న చిన్న గొడవలైనా కూడా వాళ్ల మధ్య సఖ్యత కుదిర్చే వారట. పలు రాష్ట్ర ప్రభుత్వ, ఫిలింఫేర్ అవార్డులు ఆయనకు లభించాయి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎన్.టి.ఆర్. పురస్కారం, ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ నటుడు పురస్కారం, ఫిల్మ్‌ఫేర్ జీవిత సాఫల్య పురస్కారం, కర్ణాటక ప్రభుత్వం నుండి విష్ణువర్ధన్ పురస్కారం మొదలైన పురస్కారాలు లభించాయి. 2005లో ఆయన ఎన్టీఆర్ జాతీయ అవార్డును అందుకున్నారు. 2013లో ధార్వాడ్ యూనివర్సిటీ ఆయనను డాక్టరేట్‌తో సత్కరించింది. ఆసుపత్రిలో చేరి, చికిత్స పొందుతూ, 2018, నవంబర్ 24 శనివారం సాయంత్రం ఆరోగ్య పరిస్థితి విషమించడంతో అభిమాన నటుడు అంబరీష్ తుదిశ్వాస విడిచాడు.

జై భీమ్ POWER OF PEOPLE తెలుగు దినపత్రిక Jai Bheem

# దొడ్డకన్నహల్లిలో గ్రంథాలయాన్ని ప్రారంభించాలి : కన్నల్లి కృష్ణప్ప





**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

బెంగళూరు తూర్పు తాలూకాలోని దొడ్డకన్నల్లిలోని రాజీవ్ గాంధీ ఆశ్రయ యోజన హౌసింగ్ కాలనీలో లైబ్రరీని ప్రారంభించాలని కర్ణాటక సామరస్య కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నల్లి కృష్ణప్ప మహదేవపుర జోనల్ కమిషనర్ కె.ఎన్. రమేష్‌కు వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం సమర్పించిన తర్వాత కన్నల్లి కృష్ణప్ప మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశ్రయ హౌసింగ్ కార్పొరేషన్ ఇక్కడ 482 ఇళ్లు నిర్మించింది మరియు దాదాపు 2,000 మంది ఇక్కడ నివసిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఖాళీగా ఉన్న సిఎ స్థలాన్ని పిల్లలు, విద్యార్థులు మరియు ప్రజా పాఠకుల సౌలభ్యం కోసం ఉపయోగిస్తారు. రాజీవ్ గాంధీ ఆశ్రయ యోజన హౌసెస్ కాలనీని 12-09-2023న బిబిఎంపి మహదేవపుర జోన్‌కు అప్పగించినట్లు చెప్పారు. ఈ కాలనీలో 40 అడుగుల 60 అడుగుల 2400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఖాళీ స్థలం ఉంది మరియు దీనిని మ్యాప్‌లో సిఎ సైట్‌గా కూడా గుర్తించారు. ఆ సి ఎ స్థలాన్ని ఆ విభాగానికి అప్పగిస్తే, ఆ విభాగం స్వయంగా ఒక చక్కటి సౌకర్యాలతో కూడిన లైబ్రరీ భవనాన్ని నిర్మించి, ఆ ప్రాంత పాఠకులకు లైబ్రరీ సేవలను అందిస్తున్నట్లుగా ఉంటుంది. కాబట్టి, ఆ స్థలాన్ని ఆ విభాగానికి ఉచితంగా అప్పగించాలని అభ్యర్థించారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ఆకస్మిక తనిఖీ

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆకస్మికంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు కాపుల కనపర్తి సంగెం మండలం, వసంతపురం వరంగల్ మండలాల్లో పర్యటించి వైద్యాధికారులను , వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలి. క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలన్నారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని, ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించారు. కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని, వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేశారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపినారు. ఎండలు, వర్షం తీవ్రత ఎక్కువగా ఉన్నది కాబట్టి కాలానుగుణంగా వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివ రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య, డాక్టర్ మోహన్ సింగ్, స్థానిక పల్లె దవఖాన డాక్టర్లు , సీసీ నాగరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో లిఫ్ట్ ప్రారంభం




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ పరిపాలన భవనం లో రూపాయలు 13.65 లక్షల తో ఏర్పాటు చేసిన లిఫ్ట్, రూపాయలు 6.00 లక్షల విలువైన సివిల్ వర్క్స్ ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ప్రారంబించారు, దివ్యాంగ మరియు సీనియర్ సిటిజెన్ లకు విశ్వవిద్యాలయం లో మొదటి అంతస్తులోని అధికారులను కలవటానికి, కార్యాలయాలు సందర్శించటానికి చాల ఉపయోగ పడుతుంది అని వైస్ ఛాన్సలర్ అన్నారు, గత డిసెంబర్ నెలలో వైస్ ఛాన్సలర్ అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా, పరిపాలన భవనంలో లిఫ్ట్ ఏర్పాటు కు ప్రామిస్ చేసినట్టు, తదనుగుణంగా ఈ ఏర్పాటు చేసినట్టు తెలిపారు, అదేవిధంగా కాంపస్ లోని విద్యుత్ అంతరాయాలు తగ్గించటానికి క్యాంపస్ లోని కామర్స్ విభాగ ప్రాంతం, ఆడిటోరియం ప్రాంతంలో రెండు ట్రాన్స్ఫార్మర్లు, కరెంట్ స్థంబాలు, హై టెన్షన్ లో టెన్షన్ లైన్ లు ఏర్పాటు చేసినట్టు, దీని వల్ల ఆ ప్రాంతంలో వీధిదీపాల నిర్వహణ, ఆడిటోరియం, కామర్స్ కాలేజీ, ఎడ్యుకేషన్ కాలేజీ, దూర విద్య కేంద్రం, మహిళా ఇంజనీరింగ్ కాలేజీ, కే హబ్ కు విద్యుత్ కు సంబందించిన సమస్యలు తగ్గుతాయి అని, పవర్ హెచ్చు తగ్గులు నివారించవచ్చు అని డెవలప్మెంట్ ఆఫీసర్ ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి వెల్లడించారు, దీనికోసం రూపాయలు 30.00 లక్షలు వెచ్చించినట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తో పాటు పాలక మండలి సభ్యులు ఆచార్య సురేష్ లాల్, డాక్టర్ బి. రమ, డాక్టర్ సుదర్శన్, ఆచార్య ఎం. నవీన్, కే. అనిత రెడ్డి, డాక్టర్ సుకుమారి, డాక్టర్ చిర్రా రాజు, ఆచార్య రాజేందర్ కట్ల, ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, ఆచార్య పి.వరలక్ష్మి, ఆచార్య ఈసం నారాయణ, ఆచార్య గాదె సమ్మయ్య, డాక్టర్ కే.అయిలయ్య, డాక్టర్ ఎ. రాజు, యూనివర్సిటీ ఇంజనీర్ వెంకటరమణ, తో పాటు బిల్డింగ్ డివిజన్ సిబ్బంది, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## పరిశోధన అంశాలకు మాత్రమే పరిమితం కావద్దు

**గణితశాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య పి. మల్లారెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పరిశోధన అంశాలకు మాత్రమే పరిమితం కావద్దు"అని గణితశాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య పి. మల్లారెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ గణిత శాస్త్రవిభాగం సెమినార్ హాల్ లో ఇటివల, పిహెచ్ డి ప్రవేశాలు పొందిన పరిశోధకులకు నిర్వహిస్తున్న రీసెర్చ్ మెథడాలజి పై విస్తృత ఉపన్యాసం చేసారు, కేవలం పరిశోధనకు మాత్రమే కాకుండా పరిశోధకులు తరగతి గది అవతల కుడా విశ్లేషించాలి అన్నారు, సామజిక, ఆర్థిక, భావోద్వేగా, పిజికల్, సైకలాజికల్ అంశాలను కుడా దృష్టిలో ఉంచుకోవాలి అన్నారు, ప్రజా సంబందాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల వివిధ ఆక్టివిటీ లతో పరిశోధకులు తమ పరిశోధనలో వచ్చే అడ్డంకులు, వాటిని అదిగమించటానికి వారు చేయవలసిన చర్యలు వివరించారు, ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఆర్. భారవి శర్మతో పాటు గణితం, స్టాటిస్టిక్స్, మైక్రో బయాలజీ, బయో టెక్నాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ కి సంబందించిన స్కాలర్లు పాల్గొన్నారు.

## దళితుడైన బత్తుల మహేందర్‌ను చితకబాదిన ఎస్సై భార్గవ్‌పై రాష్ట్ర జాతీయ ఎస్సీ కమిషన్ కు సాక్ష్యాలతో ఫిర్యాదు

**వెంటనే స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్**

**తెలంగాణ అడిషనల్ డీజీపీ లా అండ్ ఆర్డర్ కి, కరీంనగర్ సీపీకి నోటిస్**

**ఎస్సై భార్గవ్ పై కేసు నమోదు చేస్తూ బాధితుడు మహేందర్ కు న్యాయం చేయాలి**

**హుజురాబాద్ రూరల్ సీఐ ఇంటెలిజెన్స్ పోలీస్ లు ఎస్సై భార్గవ్ ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు**

**తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి**

**కరీంనగర్ జిల్లా (హుజురాబాద్) జై భీమ్ న్యూస్**

హుజురాబాద్ పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంఛార్జి మాట్లాడుతూ ఒక దళితుడైన పీజీ చదివిన విద్యావంతుడు బత్తుల మహేందర్ పై డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ మాట్లాడుతుంటే ఫోన్ ఎత్తవని ఒక అహంకార ధోరణితో మహేందర్ ను చితక బాధి రెండు చెవుల కర్ణభేరీలు పగిలిపోయేలా కొట్టాడం జరిగింది గత 15 రోజుల నుండి కొంతమంది పోలీస్ అధికారులు ఎస్ఐ భార్గవ్ ను కాపాడే ప్రయత్నం చేస్తూ సీపీకి తప్పుడు సమాచారం తప్పుడు నివేదికలు ఇచ్చారు ఇప్పటికే రాష్ట్ర మానన హక్కుల కమిషన్, రాష్ట్ర జాతీయ ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. దళితుడైన మహేందర్ దెబ్బలు చూసి జాతీయ ఎస్సీ కమిషన్ వెంటనే స్పందించి తెలంగాణ అడిషనల్ డిజిపి లా అండ్ ఆర్డర్, కరీంనగర్ సీపీకి వెంటనే నోటీస్ ఇవ్వడం జరిగింది. ఎస్సై భార్గవ్ పై ఏం చర్యలు తీసుకున్నారని నివేదిక ఇవ్వాలని కోరడం జరిగింది. దళితుడైన బత్తుల మహేందర్ పై దాడిని మా దళిత సమాజం పై దాడిగా భావిస్తున్నామని స్వాతంత్రం వచ్చి ఏండ్లు గడిచిన కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి ప్రజలను రక్షించవలసిన పోలీసులే అహంకార ధోరణితో దాడి చేస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నాము సైదాపూర్ ఎస్సై భార్గవ్ చేసిన పని పోలీస్ డిపార్ట్మెంట్ కే మచ్చ తెస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఇలాంటి వ్యక్తులపై చర్య తీసుకోకుంటే ప్రజలకు పోలీసులపై నమ్మకం పోతుందని ప్రజలు పోలీసులపై విశ్వాసం ఉండాలంటే నిజ నిజాలు తెలవాలని ఎస్సై భార్గవ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము. ఈ విలేకరుల సమావేశంలో టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ న్యాయవాది, హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చెల్లూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 400వ రోజు అన్నదాన కార్యక్రమం






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మణికంఠ కాలనీ, కోటిలింగాల రోడ్డు, వరంగల్ జిల్లాకు చెందిన పోతు చంద్రశేఖర్ - లావణ్య దంపతుల కుమారుడు పోతు అంఖిత్ (అమెరికా), కూతురు పోతు వైష్ణవి పుట్టినరోజుల సందర్భంగా పోతు చంద్రశేఖర్ - లావణ్య దంపతుల సహకారంతో ములుగు రోడ్డు, హనుమకొండలోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోనీ వృద్ధులకు 400వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతు చంద్రశేఖర్ - లావణ్య, పోతు వైష్ణవి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఆపదమిత్ర వాలంటీర్లు బాధ్యతతో సేవలు అందించాలి





**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**
**మడికొండలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపదమిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం ప్రారంభం**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

ఆపదమిత్ర వాలంటీర్లు ప్రకృతి విపత్తులు, ఆపద సమయాల్లో బాధ్యతతో తమ సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా మడికొండ శివారులోని దుర్గభాయి మహిళా శిశు వికాస కేంద్రం ప్రాంగణంలో జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ఏదైనా విపత్తులు, ఆపద సమయంలో ప్రాణ,ఆస్తి నష్టం వాటిల్లకుండా కాపాడేలా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య, ఆరోగ్య, మత్స్య, అగ్నిమాపక శాఖలను భాగస్వామ్యం చేస్తూ ఆ శాఖల అధికారులు సీపీఆర్ చేయడం, అగ్ని ప్రమాదాల నుండి కాపాడడం, వరదలు సంభవించినప్పుడు ఎలా రెస్క్యూ చేస్తారనే వివరాలను తెలియజేస్తారని అన్నారు. వాలంటీర్లు తమ చుట్టుపక్కల సంభవించే విపత్తులు, అగ్ని ప్రమాదాల సమాచారం అధికారులకు అందజేయాలన్నారు. తమ చుట్టుపక్కల సంభవించే విపత్తుల భారీ నుండి కాపాడేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అగ్నిమాపక అధికారి నాగరాజు మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, ఇతర ఆపద సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా కాపాడేందుకు ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపద మిత్ర వాలంటీర్లకు 12రోజుల పాటు ప్రకృతి విపత్తు, ఆపద సమయాలలో ఏవిధంగా కాపాడవచ్చునే వివరాలను శిక్షణ కార్యక్రమంలో తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, మెప్మా కోర్డినేటర్ రజిత రాణి, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ జయశ్రీ, తదితరులతో పాటు ఆపద మిత్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం ద్వారా లాభసాటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేయాలి





**డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**
**లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ**
**జూన్ 2 నాడు యువ వికాసం లబ్దిదారులకు పోసిడింగ్స్ పంపిణీ**
**రాజీవ్ యువ వికాసం అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసి పక్కాగా గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పాల్గొన్నారు. రాజీవ్ యవ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువత ను వ్యాపార వేత్తలుగా మారుస్తున్నామని, ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు. ప్రభుత్వము మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అందులో యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు అవసరమైన శిక్షణ సంపూర్ణంగా అందించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు.ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని , ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్ల తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ... 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు జరగాలని ఆర్థిక జిల్లా కలెక్టర్లు యూనిట్ గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో వయబుల్ కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇన్చార్జి అదనపు కలెక్టర్ లు వైవి గణేష్, మేన శ్రీను, ఈడి ఎస్సి కార్పొరేషన్ బాలరాజు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేవీకే మామునూరు ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్




ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు భారత వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కేవీకే మామునూరు సమన్వయ కర్త డా న్. రాజన్న పేర్కొన్నారు. మే 29 నుండి జూన్ 12 వ తేదీ వరకు 15 రోజులు పాటు 2025 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ముందస్తు వ్యవసాయ ప్రణాళికగా కెవికె బృందం, ఇతర శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి వరంగల్ మరియు హనంకొండ జిల్లాలోని 14 మండలాలను రోజు నాలుగు బృందాలు సందర్శించనున్నట్లు తెలిపారు. రైతులతో వ్యవసాయం, ఇతర రంగాలపై చర్చించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఇఫ్కో వారి సహకారంతో డ్రోన్ స్ప్రేయింగ్ ప్రదర్శన చేపట్టనున్నట్లు వివరించారు. కె.వి.కె మామునూరు సమన్వయకర్త డాక్టర్ న్. రాజన్న , కేవికే శాస్త్రవేత్తలు మరియు పరిశోధనా స్థానాల నుంచి వచ్చే శాస్త్రవేత్తలు నేరుగా రైతులతో వివిధ పంటలలో కొత్తరకం వంగడాలు, సాంకేతికతలపై చర్చ చేపట్టనున్నట్లు తెలిపారు. వ్యవసాయంతో పాటు ఇతర రంగాలైన పశుసంపద, విలువ ఆధారిత ఉత్పత్తులు, సేంద్రీయ వ్యవసాయం మొదలగు అంశాల మీద కూడా చర్చ మరియు సందర్శనలు చేపడతామని వివరించారు. వివిధ పంటలను సందర్శించి చీడపీడలను, ఇతర సమస్యలను గుర్తించి నివారణా మార్గాలను సూచించడం జరుగుతుందన్నారు. కొత్త సమస్యలకు పరిశోధన చేపట్టడానికి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల పైన, భూసార పరీక్షల పంటల వైవిధ్యకరణ, సేంద్రీయ వ్యవసాయంపై అవగాహనను శాస్త్రవేత్తలు కల్పిస్తారు. కేంద్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొనాలని కోరారు.

# డాక్టరేట్ పొందిన ఆడపు శిరీష

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్



కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) ఒప్పంద అధ్యాపకురాల ఆడపు శిరీష కు హైదరాబాద్, జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ ఆడపు శిరీష ఎక్స్పిరిమెంటల్ ఇన్వెస్టిగేషన్స్ ఆన్ ది ఇన్ఫ్లుయెన్స్ అఫ్ నానోఫీలర్స్ లోడింగ్ ఇన్ లిక్విడ్ సిలికానీ రబ్బర్ కాంపొసైట్స్ ఫర్ ఎలక్ట్రికల్ ఇన్సులేటర్స్” అనే అంశం పై జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు ఆచార్య చెన్నకేశవ రెడ్డి, ఆచార్య పి. సమ్మయ్య పర్యవేక్షణలో పరిశోధన చేసారు, డాక్టర్ ఆడపు శిరీషను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ రమణ, విభాగ అధిపతి డాక్టర్ సిహెచ్ రాధికతో పాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ఆడపు శిరీష ను అబినందించారు.

# హనుమకొండలో విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

**హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని ఆర్ అండ్ బి క్వార్టర్స్ స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**





హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

హనుమకొండలో విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. బుధవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని పాత ఆర్ అండ్ బీ క్వార్టర్స్ భవన సముదాయం ఆవరణలో ప్రతిపాదిత 33/11కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు కు ఆర్ అండ్ బీ, విద్యుత్, రెవెన్యూ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. స్థల విస్తీర్ణం, భవన వివరాలను ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్థలానికి సంబంధించిన మ్యాపును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విధ్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, డీఈ సాంబరెడ్డి, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన రెవిన్యూ ఇన్స్పెక్టర్ జి. కృష్ణ

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ఏసీబీకి కి చిక్కిన రెవిన్యూ ఇన్స్పెక్టర్ జి. కృష్ణ. వివరాల్లోకి వెళితే... ఫిర్యాదుధారుని తండ్రి పట్టాదారు పాసు పుస్తకంలో 7 గుంటల భూమిని నమోదు చేపించేందుకు, అట్టి ప్రక్రియను తహసీల్దారు, రెవెన్యూ డివిజన్ అధికారి వారి కార్యాలయాలలో పూర్తి అయ్యేలా చూసేందుకు అధికారికంగా సహాయం చేసేందుకు ఫిర్యాదుధారుని నుండి రూ.12,00,000/- లంచం డిమాండ్ చేసినందుకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల తహసీల్దారు వారి కార్యాలయంలోని రెవిన్యూ ఇన్స్పెక్టర్ - జి. కృష్ణ ను అరెస్ట్ చేసిన తెలంగాణ అనిశా అధికారులు. ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతి నిరోధకశాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి”. అంతే కాకుండా వివిధ సామజిక మధ్యమాలయిన వాట్సాప్ ( 9440446106) ఫేస్ బుక్ (%uవశ్రీుఖఅస్త్రుఖఉ ాజదీ%), ఎక్స్ (ఏ%uవశ్రీుఖఅస్త్రుఖఉూజదీ%) మరియు వెబ్ సైట్ ( %ఖఎ్‌.వశ్రీుఖఅస్త్రుఖఉ.స్త్రశీజ.ఱఅ% ) ద్వారా కూడా తెలంగాణ అనిశా ను సంప్రదించవచ్చును. ఫిర్యాదుధారుల, బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడును.



జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem



## మళ్లీ తగ్గిన బంగారం ధర..

పసిడి ధర గణనీయంగా పెరుగుతూ రికార్డ్ స్థాయికి చేరుకుంది. దాంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు బంగారం కొనాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. కానీ, గత కొన్ని రోజులుగా మళ్లీ బంగారం ధరలు నేల చూపులు చూస్త్తున్నాయి. మెల్లి మెల్లిగా పసిడి పరుగులు తగ్గించుకుంటూ కిందకు దిగి వస్తోంది. మన దేశంలో బంగారానికి ఎప్పుడూ డిమాండ్ ఎక్కువే.. ఇక పండుగలు, పెళ్లిళ్లు, ప్రత్యేక రోజులు ఇలా శుభకార్యం ఏదైనా సరే..చాలా మంది గోల్డ్ కొనుగోలు చేస్తుంటారు. అందుకే ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకుంటున్న రెండో దేశంగా భారత్ రికార్డులు సృష్టిస్తోంది. అయితే, ఇటీవలి కాలంలో బంగారం ధరలు భగ్గుమంటున్నాయి.. పసిడి ధర గణనీయంగా పెరుగుతూ రికార్డ్ స్థాయికి చేరుకుంది. దాంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు బంగారం కొనాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. కానీ, గత కొన్ని రోజులుగా మళ్లీ బంగారం ధరలు నేల చూపులు చూస్త్తున్నాయి. మెల్లి మెల్లిగా పసిడి పరుగులు తగ్గించుకుంటూ కిందకు దిగి వస్తోంది. భారతదేశం బులియన్ మార్కెట్లో బంగారం ధరలు వరుసగా రెండో తగ్గాయి. ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ. 9,747లు కాగా, అదే 22 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.8,934లుగా ఉంది. ఇకపోతే, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,310లుగా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,690, 24 క్యారెట్ల ధర రూ.95,650 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల రేటు రూ.95,500 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా 4ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,340, 24 క్యారెట్ల ధర రూ.97,470 గా ఉంది.

## పొటాష్ మైనింగ్ వైపు భారత్ అడుగులు..



క్లిష్టమైన, వ్యూహాత్మక ఖనిజ బ్లాకుల ఐదో విడత వేలం జనవరి 28న మొదలు కాగా.. తాజాగా అది విజయవంతంగా ముగిసిందని కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రకటించారు. వేలానికి ఉంచిన 15 బ్లాకులలో 10 బ్లాకుల వేలం విజయవంతంగా ముగిసింది. ఈ 10 బ్లాకులలో గ్రాఫైట్, ఫాస్ఫరైట్, ఫాస్ఫేట్ వంటి కీలక ఖనిజాలు ఉన్నాయి. ఖనిజ సంపదలో కీలకమైన మైలురాయిను విజయవంతంగా అధిగమించింది భారత ప్రభుత్వం. తొలిసారిగా పొటాష్ బ్లాక్ వేలం నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ ఖనిజాల అన్వేషణ విజయవంతంగా అడుగులు వేస్తోందని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. విదేశీ దిగుమతులపై ఆధారపడకుండా, స్వయం సమృద్ధిని సాధిస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్లిష్టమైన ఖనిజ బ్లాకుల ఐదో విడత వేలం విజయవంతంగా ముగిసింది. వేలానికి ఉంచిన 15 బ్లాకులలో 10 బ్లాకుల వేలం విజయవంతంగా జరిగింది. ఈ 10 బ్లాకులలో గ్రాఫైట్, ఫాస్ఫరైట్, ఫాస్ఫేట్, అరుదైన భూమి మూలకాలు, వనాడియం వంటి కీలకమైన, వ్యూహాత్మక ఖనిజాలు ఉన్నాయి. మొదటిసారిగా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో విస్తరించి ఉన్న పొటాష్, హాలైట్ ఉన్నాయి. దీనితో, కేంద్ర ప్రభుత్వం వేలం వేసిన మొత్తం బ్లాకుల సంఖ్య 34కి చేరుకుంది. భారత సర్కార్ తొలిసారిగా పొటాష్ బ్లాక్ వేలం నిర్వహించింది. ఇది దేశీయ పొటాష్ వనరులను వెలికితీయడంలో ఒక ప్రధాన ముందడుగుగా నిలుస్తుంది. దీంతో దేశంలో పొటాష్ మైనింగ్‌ను ఉత్ప్రేరకపరచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, వ్యవసాయ రంగానికి మద్దతును బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. ఈ మైలురాయి రాజస్థాన్ రాష్ట్రంలో కీలకమైన, వ్యూహాత్మక ఖనిజ బ్లాక్ యొక్క మొట్టమొదటి విజయవంతమైన వేలాన్ని కూడా సూచిస్తుంది. దేశంలో కీలకమైన ఖనిజాల అన్వేషణపై కూడా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ దృష్టి సారించింది. దేశంలో కీలక ఖనిజాలలో స్వయం సమృద్ధిని పెంపొందించడానికి ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా కీలక ఖనిజ బ్లాకులను క్రమం తప్పకుండా వేలం వేస్తోంది. ఇప్పటివరకు వేలానికి ఉంచిన 55 కీలక ఖనిజ బ్లాకులలో 5 విడతలుగా మొత్తం 34 బ్లాకులను విజయవంతంగా వేలం పూర్తి చేశారు. ముఖ్యమైన అంశం ఏమంటే, దేశంలో కీలకమైన ఖనిజ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి కోసం నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌ను ప్రారంభించింది. కీలక ఖనిజాలలో స్వయం సమృద్ధిని పెంపొందించడానికి వేలంపాటలలో పరిశ్రమ వాటాదారుల విలువైన భాగస్వామ్యం, ఇతర చొరవలను మంత్రిత్వ శాఖ గుర్తించింది. కాగా, ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ ఖనిజాల అన్వేషణ అంశంపై విజయవంతంగా అడుగులు వేస్తోందని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

# లక్ష రూపాయల్లో లక్షణమైన ఈవీ బైక్స్..!



భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. పెరుగుతున్న పెట్రోల్ ధరల దెబ్బకు సగటు సామాన్యుడు ఈవీ వాహనాల వినియోగానికి ముందుకు వస్తున్నాడు. అయితే ఈ ఈవీ వాహనాల్లో చాలా మంది ఈవీ స్కూటర్లనే కొనుగోలు చేస్తున్నారు. కానీ తాజాగా మార్కెట్‌లో ఈవీ బైక్‌లు సరసమైన ధరల్లో లాంచ్ కావడంతో వాటి కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ఏప్రిల్ 2025లో రిటైల్ గణాంకాల ఆధారంగా 58 శాతం వాటాతో ఈవీ మార్కెట్‌లో ద్విచక్ర వాహనాలు హల్‌చల్ చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహనాలు, వాణిజ్య వాహనాలతో సహా మొత్తం ఈవీ విభాగం సంవత్సరానికి 17 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగం మొదటిసారిగా 1 మిలియన్ అమ్మకాలను సాధించింది. అలాగేసంవత్సరానికి 21 శాతం బలమైన వృద్ధిని చూసింది. ఈ విభాగంలో ఎలక్ట్రిక్ స్కూటర్లు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. కానీ మార్కెట్లో ఆల్-ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లు కూడా అందుబాటులో ఉన్నాయి. రివోల్ట్ మోటార్స్ ఆర్‌వీ1 మోటర్ బైక్ ధర రూ. 90,000గా ఉంటుంది. రివోల్ట్ మోటార్స్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ విభాగంలో అగ్రగామిగా ఉంది. ఈ కంపెనీ ఐదు ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లను అందిస్తుంది. రివోల్ట్ ఆర్‌వీ1, రివోల్ట్ ఆర్‌వీ1o, రివోల్ట్ బ్లేజ్‌ఎక్స్, రివోల్ట్ ఆర్‌వీ400 బీఆర్‌జెడ్, రివోల్ట్ ఆర్‌వీ400. రివోల్ట్ మోటార్స్ లైనప్‌లో అత్యంత సరసమైన వాహనం అయిన రివోల్ట్ ఆర్‌వీ1 నిలుస్తుంది. ఈ బైక్ 2.2 కేడబ్ల్యూహెచ్ లిథియం-అయాన్ బ్యాటరీ సామర్థ్యంతో 2.8 కేడబ్ల్యూహెచ్ మోటారును కలిగి ఉంది. ఆర్‌వీ 12 గంటల 15 నిమిషాల్లో 0-80 శాతం ఛార్జ్ అవుతుంది. అలాగే ఓ సారి చార్జ్ చేస్తే 100 కి.మీ.లేజ్ ఇస్తుంది. ఈ కంపెనీ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్, బ్యాటరీపై 5 సంవత్సరాలు లేదా 75,000 కి.మీ.ల వారంటీని అందిస్తోంది. అలాగే ఛార్జర్‌పై 2 సంవత్సరాల వారెంటీ అందిస్తుంది. ఒబెన్ రోర్ ఈజెడ్ ఈవీ బైక్ ధర రూ. 90,000గా ఉంది. ఒబెన్ రోర్ ఈజెడ్ బైక్ 2.6 కేడబ్ల్యూహెచ్ 3.4 కేడబ్ల్యూహెచ్, 4.4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్స్ వస్తుంది. 2.6 కేడబ్ల్యూహెచ్ మోడల్ ధర రూ. 90,000. ఈ బైక్ 52 శ్రీన్‌ఎం టార్క్ తో 7.5 కేడబ్ల్యూహెచ్ అవుట్‌పుట్‌తో వస్తుంది. ఈబైక్ 95 కిలోమీటర్ల వేగతంతో దూసుకుపోతుంది. కేవలం 3.3 సెకన్లలో 0 - 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ బైక్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 110 కి.మీ పరిధిని అందిస్తుంది. ఈ బైక్‌ను 2 గంటల్లో 80 శాతం వరకు ఛార్జ్ అవుతుంది. ఈ బైక్‌కు 8 సంవత్సరాలు లేదా 80,000 కి.మీ క్లాస్-లీడింగ్ బ్యాటరీ వారంటీ ఉంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ ఈవీ బైక్ ధర రూ. 99,999గా ఉంది. ఈ బైక్ మూడు బ్యాటరీ ఎంపికలతో అందుబాటులో ఉంటుంది. 2.5 కేడబ్ల్యూహెచ్, 3.5 కేడబ్ల్యూహెచ్, 4.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఎంపికల్లో ఈ బైక్‌ను కొనుగోలు చేయవచ్చు. 2.5 కేడబ్ల్యూహెచ్ వెర్షన్ ఓ సారి చార్జ్ చేస్తే 140 కి.మీ మైలేజ్ అందిస్తుంది. అలాగే ఈ బైక్ 7 కేడబ్ల్యూ గరిష్ట శక్తిని అందుకుంటుంది. ఛార్జింగ్ విషయానికి వస్తే ఈ బైక్ 6.2 గంటల్లో 0 %-% 80 శాతం వరకు చార్జ్ అవుతుంది. ఈ బైక్ కేవలం 3.4 సెకన్లలో 0 %-% 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఓలా ఎలక్ట్రిక్ ఈ బైక్‌కు 3 సంవత్సరాలు లేదా 50,000 కి.మీ బ్యాటరీ వారంటీని అందిస్తోంది.




## ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు భారీ దెబ్బ

ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఒజిఎల్)కు మహారాష్ట్ర రవాణా శాఖ ఊహించని షాక్ ఇచ్చింది. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు ఇచ్చిన 5,484 ఎలక్ట్రిక్ బస్సుల టెండర్‌ను రద్దు చేసింది. రూ.10 వేల కోట్ల విలువైన ఈ కాంట్రాక్టులో బస్సుల సరఫరాలో ఆలస్యం జరగడంతో ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు ఆ రాష్ట్ర రవాణ శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ తెలిపారు. గడువులోగా బస్సులు డెలివరీ చేయకపోవడంతో టెండర్ రద్దు చేయాల్సి వచ్చిందని వెల్లడించారు. 2024 జనవరిలో ఒలెక్ట్రాతో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటి వరకు 2,000 బస్సులను డెలివరీ చేయాల్సి ఉందన్నారు. వీటితో ప్రజలకు సేవలందించాలనుకున్నామన్నారు. కానీ ఇప్పటి వరకు ఓలెక్ట్రా కేవలం 220 బస్సులను మాత్రమే అందించిందని ఓ వార్త సంస్థతో పేర్కొన్నారు. "2025 మే వరకు కనీసం 1200 బస్సులను అందిస్తారని భావించాము. ఇంకెంత కాలం ఎదురు చూడాలి. ఇప్పటికే పలు సార్లు నోటీసులు జారీ చేశాము. కాంట్రాక్టు రద్దు కోసం లీగల్ సలహా తీసుకుంటున్నాము.' అని సర్నాయక్ వెల్లడించారు. మహారాష్ట్ర రవాణ శాఖ నుంచి భారీ కాంట్రాక్టు రద్దు అయ్యిందన్న వార్తలతో ఒలెక్ట్రా షేర్ భారీగా పతనమయ్యింది. ఇంట్రాడేలో ఏకంగా 14 శాతం క్షీణించి రూ.1,160 స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత కొంత కోలుకుని తుదకు 6.65 నష్టంతో రూ.1,255.90 వద్ద ముగిసింది. విద్యుత్ బస్సుల సరఫరాలో విఫలమైన ఒలెక్ట్రాకు ఏడు సార్లు షోకాజు నోటీసులు జారీ చేశారు. ఒప్పంద ఉల్లంఘనలు, ఆలస్యం కారణంగా సుమారు రూ.4 కోట్ల జరిమానాలు కూడా విధించారనే రిపోర్టులు ఆ కంపెనీ షేర్‌పై ప్రతికూలతను పెంచాయి.

## ఎల్‌ఐసి ఫలితాలు భళా..

ప్రభుత్వ రంగంలోని దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 38 శాతం వృద్ధితో రూ.19,013 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.13,763 కోట్ల లాభాలు ప్రకటించింది. మంగళవారం వెల్లడించిన ఆర్థిక ఫలితాల రిపోర్ట్ సందర్భంగా డివిడెండ్‌ను ప్రకటించింది. 2024-25కు గాను తుది డివిడెండ్ కింద ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.12 డివిడెండ్‌ను అందించాలని ఆ సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు నిర్ణయించారు. ఇందుకు రికార్డ్ తేదిని జులై 25గా ప్రకటించారు. గడిచిన క్యూ4లో ఎల్‌ఐసి నికర ప్రీమియం ఆదాయం రూ.1.47 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది. ఇంతక్రితం ఏడాది ఇదేసమయంలో రూ.1.52 లక్షల కోట్లుగా ఉంది. 2025 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 18 శాతం వృద్ధితో రూ.48,151 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం 2023-24లో రూ.40,676 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.8,53,707 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. గడిచిన 2024-25లో రూ.8,84,148 కోట్లకు చేరింది.




## 13 శాతం పెరిగిన ఎన్‌ఎండీసీ లాభం

ప్రభుత్వ రంగంలోని ఎన్‌ఎండీసీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చక్కటి ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ఈ కాలానికి కంపెనీ రూ.23,668 కోట్ల టర్నోవర్‌పై రూ.6,693 కోట్ల నికర లాభం ఆర్జించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే టర్నోవర్ 11 శాతం, నికర లాభం 13 శాతం పెరిగాయి. మార్చి 31తో ముగిసిన నాలుగో త్రైమాసికంలోనూ కంపెనీ రూ.7,444 కోట్ల టర్నోవర్‌పై రూ.1,496 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే టర్నోవర్ ఎనిమిది శాతం పెరిగినా, నికర లాభం నామమాత్రంగా రెండు శాతం మాత్రమే పెరిగింది. అయినా 2024-25 ఆర్థిక సంవత్సరానికి వాటాదారులకు ఒక్కో షేరుపై రూపాయి చొప్పున తుది డివిడెండ్‌గా చెల్లించాలని ఎన్‌ఎండీసీ బోర్డు సిఫారసు చేసింది. ఇంతకు ముందు చెల్లించిన రూ.2.3 మధ్యంతర డివిడెండ్‌ను కూడా పరిగణనలోకి తీసుకుంటే 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి కంపెనీ ఒక్కో షేరుపై రూ.3.3 చొప్పున డివిడెండ్ చెల్లించినట్టవుతుంది. రూపాయి ముఖ విలువ ఉన్న ఒక్కో షేరుపై ఇది 330 శాతానికి సమానం.

## కోహ్లీతోనే మైండ్ గేమ్స్
# ఆడిన సంతకాల స్టార్!



ఐపీఎల్‌లో దిగ్వేష్ సింగ్ రఠీ తన ప్రత్యేకమైన సెలబ్రేషన్స్‌తో పాపులర్ అయ్యాడు. కోహ్లీతో జరిగిన సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బౌలింగ్ చేస్తున్నప్పుడు కోహ్లీని ఉద్దేశించి చేసిన చర్య మైండ్ గేమ్స్ అని కొందరు అభిప్రాయపడుతుండగా, మరికొందరు గౌరవంగా భావిస్తున్నారు. ఐపీఎల్‌లో సంతకాల స్టార్, సైనింగ్ స్టార్ ఎవరంటే..? లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేష్ సింగ్ రఠీ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన ప్రదర్శన కంటే కూడా తన సంతకాల సెలబ్రేషన్స్, ఫైన్స్‌తోనే అతను ఎక్కువ ఫేమస్ అయ్యాడు. అఫ్‌కోర్స్ బౌలింగ్ కూడా చాలా బాగా వేశాడు. కానీ, సైనింగ్ సెలబ్రేషన్స్, అభిషేక్ శర్మతో గొడవ, ఒక మ్యాచ్ నిషేధంతో రఠీ పేరు మారమోగిపోయింది. తనకొచ్చిన ఐపీఎల్ ప్రైజ్ కంటే కూడా ఫైన్ ఎక్కువ కట్టాడంటూ అతనిపై జోకులు కూడా బాగానే పేలాయి. ఈ ప్లేయర్ మంగళవారం ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో కూడా తన స్లెడ్జింగ్ స్కిల్స్ చూపించే ప్రయత్నం చేశాడు. అది కూడా విరాట్ కోహ్లీ ముందు. ఆర్సీబీ బ్యాటింగ్ చేస్తున్న క్రమంలో అప్పటికే కోహ్లీ హాఫ్ సెంచరీ చేసి మంచి ఊపులో ఉన్నాడు. సరిగ్గా అదే టైమ్‌లో బౌలింగ్ వేసేందుకు వచ్చిన దిగ్వేష్.. బౌలింగ్ వేస్తూ సరిగ్గా బాల్ రిలీజ్ చేసే టైమ్‌లో ఆగిపోయాడు. కోహ్లా అలాగే చూస్తూ నిల్చుండి పోయాడు. దిగ్వేష్ కూడా కోహ్లీ కళ్లలోకి సీరియస్‌గా చూసే ప్రయత్నం చేశాడు. కానీ, అక్కడుంది కోహ్లీని తేరుకొని.. లేదు లేదు.. అక్కడేదో తనను డిస్టబ్ చేసినట్లు కవర్ చేశాడు. దానికి కోహ్లీ నవ్వేయడంతో అంతా హమ్మయ్యా అనుకున్నారు. నిజానికి కోహ్లీ కాన్సట్రేషన్‌ను దెబ్బతీసేందుకు దిగ్వేష్ మైండ్ గేమ్స్ ఆడినట్లు చాలా మంది అభిప్రాయపడుతున్నారు. కానీ, కొన్ని రోజుల క్రితం అందరితో చేసినట్లే కోహ్లీతో కూడా ఇలానే చేస్తావా అని ఓ ఇంటర్వ్యూలో దిగ్వేష్‌ను అడగ్గా.. చేయని అని తల అడ్డంగా ఊపాడు. అది కోహ్లీకి తనకున్న భయమో, గౌరవమో తెలియదు కానీ.. ఆర్సీబీపై దిగ్వేష్ ఎలాంటి అతి చేయలేదు. జితేష్ శర్మను అవుట్ చేసి నేలపై సంతకం చేస్తూ సెలబ్రేట్ చేసుకున్నప్పటికీ అది నో బాల్ కావడంతో.. చెక్ బౌన్స్ అయిందంటూ అంత దిగ్వేష్‌ను సరదాగా ట్రోల్ చేశారు. అయితే.. కోహ్లీతో జరిగిన ఈ చిన్న సంఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# తొలి మ్యాచ్‌కి ముందే టీమిండియాకు బిగ్ షాక్..?



ఇంగ్లాండ్‌కు వెళ్లే భారత టెస్ట్ జట్టులో పలువురు ఆటగాళ్లు (యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, నితీష్ కుమార్ రెడ్డి, శార్దూల్ ఠాకూర్ వంటివారు) ఇప్పటికే అక్కడకు చేరుకుని పరిస్థితులకు అలవాటు పడుతున్నారు. ఐపీఎల్ తర్వాత రెడ్-బాల్ క్రికెట్‌కు మారడానికి, ఇంగ్లాండ్ పరిస్థితులకు అలవాటు పడటానికి ఈ వార్మప్ మ్యాచ్‌లు కీలకం. ఇంగ్లాండ్‌తో జరగనున్న కీలకమైన టెస్ట్ సిరీస్‌కు ముందు టీమిండియాకు ఓ షాక్ తగలనుంది. భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్‌గా నియమితుడైన శుభ్‌మన్ గిల్.. రెండవ వార్మప్ మ్యాచ్‌కు దూరమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించడం, ఫైనల్ మ్యాచ్ తేదీ దీనికి ప్రధాన కారణం. భారత జట్టు ఇంగ్లాండ్ లయన్స్‌తో మే 30 నుంచి రెండు నాలుగు రోజుల వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. రెండవ వార్మప్ మ్యాచ్ జూన్ 6న నార్తాంప్టన్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లో గిల్ ఇండియా 'ఎ' జట్టులో భాగం కావాల్సి ఉంది. అయితే, గిల్ నాయకత్వంలోని గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. ఐపీఎల్ ఫైనల్ జూన్ 3న జరగనుంది. ఒకవేళ గుజరాత్ టైటాన్స్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే, జూన్ 3న ఫైనల్ ఆడి, జూన్ 6న వార్మప్ మ్యాచ్ ఆడటం గిల్‌కు చాలా కష్టమవుతుంది. దీంతో, టీమ్ మేనేజ్‌మెంట్ గిల్‌కు కొంత విశ్రాంతి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. సుదీర్ఘమైన 46 రోజుల ఇంగ్లాండ్ పర్యటనకు ముందు, గిల్ పూర్తిగా విశ్రాంతి తీసుకోవడం అవసరమని బీసీసీఐ భావిస్తోంది. అందుకే, అతను రెండవ వార్మప్ మ్యాచ్‌కు దూరంగా ఉండే అవకాశం ఉందని అంటున్నారు. రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయిన నేపథ్యంలో, 25 ఏళ్ల శుభ్‌మన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు 37వ కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. అతని నాయకత్వంలోనే భారత జట్టు ఇంగ్లాండ్‌తో జూన్ 20న హెడ్డింగ్లీలో ప్రారంభమయ్యే ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్, అలాగే కొన్ని టీ20 మ్యాచ్‌లలో భారత జట్టుకు నాయకత్వం వహించిన అనుభవం గిల్‌కు ఉంది. అయితే టెస్టుల్లో కెప్టెన్‌గా అతనికి ఇదే మొదటిసారి. ఇంగ్లాండ్‌కు వెళ్లే భారత టెస్ట్ జట్టులో పలువురు ఆటగాళ్లు (యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, నితీష్ కుమార్ రెడ్డి, శార్దూల్ ఠాకూర్ వంటివారు) ఇప్పటికే అక్కడకు చేరుకుని పరిస్థితులకు అలవాటు పడుతున్నారు. ఐపీఎల్ తర్వాత రెడ్-బాల్ క్రికెట్‌కు మారడానికి, ఇంగ్లాండ్ పరిస్థితులకు అలవాటు పడటానికి ఈ వార్మప్ మ్యాచ్‌లు కీలకం. గిల్ దూరమైనప్పటికీ, ఇతర ఆటగాళ్లకు ఇది మంచి అవకాశం అవుతుంది. గిల్, సాయి సుదర్శన్ వంటి ఆటగాళ్లు మాత్రం ఐపీఎల్ ఫైనల్ ముగిసిన తర్వాతే జట్టులో చేరనున్నారు. జూన్ 20 నుంచి ప్రారంభమయ్యే ప్రధాన సిరీస్‌కు ముందు గిల్ విశ్రాంతి తీసుకుని, మంచి మానసిక, శారీరక స్థితితో సిద్ధమవుతాడని ఆశిద్దాం.

# పంత్ శాలరీ భారీగా కోత పడిందిగా.. చేతికందేది ఎంతో తెలిస్తే షాకే?



ఒక ఆటగాడు టోర్నమెంట్‌కు ముందు గాయపడి, సీజన్ మొత్తం దూరమైతే, అతనికి ఎలాంటి చెల్లింపు ఉండదు. అయితే, టోర్నమెంట్ మధ్యలో గాయపడితే, ఆడిన మ్యాచ్‌ల సంఖ్య ఆధారంగా లేదా పూర్తి జీతం చెల్లించే విధానాలు కూడా ఫ్రాంచైజీల ఒప్పందంపై ఆధారపడి ఉంటాయి. ఐపీఎల్ 2025 మెగా వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రిషబ్ పంత్‌ను రూ. 27 కోట్లకు కొనుగోలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ఆటగాడిగా పంత్ నిలిచాడు. అయితే, పంత్‌కు ఈ మొత్తం రూ. 27 కోట్లు పూర్తిగా చేతికి అందవు అని మీకు తెలుసా. ప్రస్తుతం ఐపీఎల్ లీగ్ దశ మ్యాచ్‌లు ముగిశాయి. ప్లే ఆఫ్స్ రేపట నుంచి మొదలుకానున్నాయి. అయితే, రిషబ్ పంత్ కెప్టెన్సీలోనే లక్నో సూపర్ జెయింట్స్ టీం ప్లే ఆఫ్ చేరుకోలేకపోయింది. దీంతో పంత్ శాలరీపైనా ఎఫెక్ట్ పడిందంటూ నెటిజన్లు మాట్లాడుకుంటుకున్నారు. భారత ప్రభుత్వం విధించే ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం, ఐపీఎల్ ఆటగాళ్ల జీతాలపై పన్ను విధించబడుతుంది. పంత్ అందుకునే రూ. 27 కోట్ల జీతంపై 30 శాతం ఆదాయపు పన్ను, 25 శాతం సర్ఛార్జి (కొన్ని సందర్భాలలో), 4 శాతం సెస్ వర్తిస్తాయి. ఈ పన్నులు, సెస్సులు పోను పంత్ చేతికి వచ్చే మొత్తం దాదాపు రూ. 16.47 కోట్ల నుంచి రూ. 18.9 కోట్లు వరకు ఉండవచ్చు. ఆటగాళ్ల జీతాలపై 30% ఆదాయపు పన్ను వసూలు చేస్తారు. అంటే, రూ. 27 కోట్లలో దాదాపు రూ. 8.06 కోట్లు ఆదాయపు పన్నుకే చెల్లించాల్సి ఉంటుంది. సర్ఛార్జి పంత్ వంటి అధిక ఆదాయం ఉన్న ఆటగాళ్లకు వర్తించే సర్ఛార్జి 25% వరకు ఉంటుంది. ఇది పన్ను మొత్తానికి అదనంగా విధిస్తారు. సెస్ విద్యా సెస్, ఆరోగ్య సెస్ వంటివి కూడా వర్తిస్తాయి. ఇవి సుమారు 4% వరకు ఉంటాయి. ఈ పన్నులు, సెస్సులు అన్నీ కలిపి తీసివేస్తే, పంత్‌కు చేతికి వచ్చే మొత్తం గణనీయంగా తగ్గుతుంది. ఐపీఎల్ ఫ్రాంచైజీలు ఆటగాళ్ల జీతాలను ఒకేసారి చెల్లించవు. సాధారణంగా, 15-65-20 ఫార్ములాను అనుసరిస్తుంటాయి. అయితే, బీసీసీఐ నిబంధనల ప్రకారం, ఫ్రాంచైజీలు తమ సౌలభ్యాన్ని బట్టి ఒకేసారి లేదా రెండు, మూడు వాయిదాలలో పూర్తి జీతాన్ని చెల్లించవచ్చు. కాగా, మీడియా నివేదికల ప్రకారం, రిషబ్ పంత్ ఐపీఎల్ జీతం రూ. 15.52 కోట్లుగా ఉంటుందని చెబుతున్నారు. రిషబ్ పంత్ ప్రయాణం, బస, మేనేజర్ ఫీజులు మొదలైన భాగాలను విడిగా క్లెయిమ్ చేస్తే దాదాపు రూ.1 కోటి పన్ను ఆదా చేయవచ్చు. ఈ సందర్భంలో అతని జీతం రూ.16.47 కోట్లు అవుతుందని చెబుతున్నారు. ఒక ఆటగాడు టోర్నమెంట్‌కు ముందు గాయపడి, సీజన్ మొత్తం దూరమైతే, అతనికి ఎలాంటి చెల్లింపు ఉండదు. అయితే, టోర్నమెంట్ మధ్యలో గాయపడితే, ఆడిన మ్యాచ్‌ల సంఖ్య ఆధారంగా లేదా పూర్తి జీతం చెల్లించే విధానాలు కూడా ఫ్రాంచైజీల ఒప్పందంపై ఆధారపడి ఉంటాయి. భారత ఆటగాళ్లు టీమిండియా తరపున ఆడుతూ గాయపడితే, బీసీసీఐ బీమా పాలసీ ప్రకారం పూర్తి జీతం పొందుతారు. కాబట్టి, రిషబ్ పంత్ రూ. 27 కోట్లకు కొనుగోలు చేయబడినప్పటికీ, పన్నుల భారం, చెల్లింపు విధానాల కారణంగా అతని చేతికి వచ్చే మొత్తం వేలం ధర కంటే గణనీయంగా తక్కువగా ఉంటుంది.

# గుల్వీర్ సింగ్‌కు స్వర్ణం



అసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత్ బోణి కొట్టింది. తొలిరోజే గుల్వీర్ సింగ్ స్వర్ణ పతకంతో మెరిశాడు. పురుషుల 10 వేల మీటర్ల పరుగును 28 నిమిషాల 38 నిమిషాల 63 సెకన్లలో ముగించి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ క్రమంలోనే గుల్వీర్ జాతీయ రికార్డు కూడా నెలకొల్పాడు. మెబుకి సుజుకీ(జపాన్) 28 నిమిషాల 43 నిమిషాల 84 సెకన్లతో ముగించి రజత పతకం, ఆల్బర్ట్ కిబిచి రోప్(బహ్రెయిన్) 28 నిమిషాల 46.82 సెకన్లతో కాంస్య పతకం గెలుచుకున్నాడు. తద్వారా ఈ టోర్నీ 10 వేల పరుగులో స్వర్ణం సాధించిన మూడో భారతీయుడిగా గుల్వీర్ రికార్డు నెలకొల్పాడు. అతడి కంటే ముందు హరి చంద్(1975), జీ. లక్ష్మణన్(2017)లు ఆసియా చాంపియన్‌షిప్స్‌లో పసిడితో పోడియం మీద భారత పతాకాన్ని రెపరెపలాడించారు. గుల్వీర్ సింగ్ మరో పతకం సాధించే అవకాశం కూడా ఉంది. 30న జరిగే పురుషుల 5వేల మీటర్ల ఫైనల్లో అతను పాల్గొననున్నాడు. 5 వేల మీటర్ల రేసులో గుల్వీర్‌కు మంచి రికార్డు ఉంది. ఇక పురుషుల 20 కి.మీ నడకలో సెర్విన్ సెబాస్టియన్ 1 గంట 21 నిమిషాల 13.60 సెకన్లు కాంస్యం సాధించాడు. చైనాకు చెందిన వాంగ్ జావోజావో 1 గంట 20 నిమిషాల 36.90 సెకన్లు స్వర్ణ పతకం అందుకోగా.. జపాన్‌కు చెందిన కెంటో యోషికావా 1 గంట 20 నిమిషాల 44.90 సెకన్లు రజతం దక్కించుకున్నాడు. మహిళల జావెలిన్‌త్రోలో అన్నురాణి తృటిలో కాంస్యం పతకం చేజార్చుకుంది. అన్నురాణి బెస్ట్ త్రో 58.30 మీటర్లు కాగా.. 64 సెంటీమీటర్ల తేడాతో నాలుగో స్థానంలో నిలిచి మెడల్‌ను మిస్ చేసుకుంది. జపాన్‌కు చెందిన సే టకేమోటో (58.94 మీటర్లు) కాంస్య పతకం సాధించింది. సు లింగ్డాన్ (చైనా.. 63.29 మీటర్లు) స్వర్ణం, మోమోన్ ఉడా (జపాన్.. 59.39 మీటర్లు) రజత పతకాలు అందుకున్నారు.

# రెండో రౌండ్‌కు సింధు, ప్రణయ్



సింగపూర్ ఓపెన్ సూపర్-750లో భారత బ్యాడ్మింటన్ స్టార్లు పివి సింధు, హెచ్ఎస్ ప్రణయ్ ముందంజ వేయగా.. కిరణ్ జార్జ్, ప్రియాన్షు రాజ్‌వత్ తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. మహిళల సింగిల్స్‌లో పివి సింధు 21-14, 21-9తో కెనడా షట్లర్ వాంగ్‌ను చిత్తు చేసింది. ఇక పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస్ ప్రణయ్ తనకంటే మెరుగైన ర్యాంకర్ డెన్మార్క్‌కు చెందిన రస్మస్ జెమ్కేపై 19-21, 21-16, 21-14తో మూడుసెట్ల హోరాహోరీ పోరులో విజయం సాధించాడు. తొలి గేమ్ కోల్పోయిన ప్రణయ్.. వరుసగా రెండు సెట్లలో పైచేయి సాధించి విజేతగా మ్యాచ్ ముగించాడు. తదుపరి రౌండ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన క్రిస్టోవ్ పొపోవ్‌ను ప్రణయ్ ఎదుర్కోనున్నాడు. ఇతర పోటీల్లో మాళవికా బన్సోద్, అన్మోల్ ఖార్బ్, ప్రియాన్ష్ రజావత్, కిరణ్ జార్జ్‌లు తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. మలేషియా మాస్టర్స్‌లో తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన పీవీ సింధు ఈసారి అదరగొట్టింది. సింధు రెండో రౌండ్‌లో టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించిన చెన్ యూ ఫెయా(చైనా)తో తలపడనుంది. గత సీజన్ నుంచి ఒక్క టైటిల్ గెలుపొందని సింధు.. సింగపూర్ ఓపెన్‌లో విజేతగా నిలవాలనే కసితో ఉంది.

# పరస్పర సహకారం, సమన్వయం అవశ్యం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించే అధిక టారిఫ్‌ల ప్రభావం నుండి తప్పుకునేందుకు, తమ వాణిజ్య ఆధారిత ఆర్థిక వ్యవస్థలకు రక్షణ కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆసియాన్ దేశాల నేతలు భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఆసియాన్ వార్షిక సదస్సు రెండో రోజైన మంగళవారం నాడు ఆసియాన్ నేతలు చైనాతో, గల్ఫ్ సహకార మండలి (జిసిసి)నేతలతో సమావేశమయ్యారు. ఆసియాన్‌కు ప్రస్తుతం అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఆసియాన్ %-% జిసిసి సదస్సును ప్రారంభిస్తూ, ఈ రెండు గ్రూపుల మధ్య పటిష్టమైన సంబంధాలు సహకారాన్ని పెంచుకోవడానికి, ఎదురు దెబ్బలు తగిలినా తిరిగి కోలుకోవడానికి, సుస్థిరమైన సంక్షేమాన్ని సాధించడానికి చాలా కీలకమని వ్యాఖ్యానించారు. రోజురోజుకు మరింత సంక్లిష్టమవుతున్న ప్రపంచంలో ఆర్థిక అనిశ్చితి పెరిగిపోతోందని, భౌగోళిక, రాజకీయ సవాళ్లు పెరిగిపోతున్నాయని, అటువంటి పరిస్థితుల్లో ఆసియాన్ %-% జిసిసి భాగస్వామ్యానికి ప్రాముఖ్యత గతంలో ఎన్నడూ లేనంతగా వుందన్నారు. వాణిజ్య టారిఫ్‌లపై అమెరికాతో కుదుర్చుకునే ఏ ద్వైపాక్షిక ఒప్పందాలైనా అవి పరస్పర ఆర్థిక వ్యవస్థలను దెబ్బ తీసేవిగా వుండరాదని ఒక అవగాహనకు వచ్చినట్లు అన్వర్ తెలిపారు. సోమవారం కౌలాలంపూర్ చేరుకున్న చైనా ప్రధాని లీ కియాంగ్ మంగళవారం ఆసియాన్, జిసిసి సమావేశంలో పాల్గొన్నారు. చైనా, ఆసియాన్, జిసిసి మధ్య వాణిజ్య, పెట్టుబడుల సంబంధాలు మరింత విస్తరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏకపక్షవాదం, రక్షణ వాదం పెరిగిపోతున్న వేళ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంతో సాగుతున్న తరుణంలో చైనా, ఆసియాన్, జిసిసి దేశాలు పరస్పరం సమన్వయాన్ని బలోపేతం చేసుకోవాల్సి వుందని లీ పిలుపిచ్చారు.



## నాగార్జున అంత పెద్ద రిస్క్ చేస్తారా



సూపర్ స్టార్ రజనీకాంత్ జైలర్ 2లో నాగార్జునని విలన్ గా పరిగణిస్తున్నారనే గాసిప్ అభిమానుల్లో కొత్త డౌట్లు పుట్టిస్తోంది. ఆల్రెడీ కూలీలో నటిస్తుండగా వెంటనే అదే కాంబోలో ఇంకో సినిమా చేయడం నాగ్ కోణంలో చూసుకుంటే రిస్క్ అవుతుంది. ఎందుకంటే వందో మూవీ దగ్గరవుతున్న తరుణంలో ఇప్పటికే ఒకే ఏడాదిలో రెండు స్పెషల్ రోల్స్ చేశారు. కూలి కాకుండా కుబేరలోనూ ఆయన సోలో హీరో కాదు. ఒకదాంట్లో మామ మరొక దాంట్లో అల్లుడు టైటిల్ రోల్స్ చేస్తున్నారు. అలాంటప్పుడు జైలర్ 2లో ప్రతినాయకుడు అంటే ఫ్యాన్స్ నుంచి అంత సానుకూల స్పందన రాకపోవచ్చు. ప్రస్తుతానికిది పుకారనే చెప్పాలి.నా సామిరంగా తర్వాత నాగ్ మళ్ళీ ఒక్కడే హీరోగా కనిపించలేదు. అభిమానుల్లో ఈ అసంతృప్తి ఉంది. కూలి, కుబేర మీద ఎంత బజ్ ఉన్నా వాళ్ళు కోరుకుంటున్నది అలా కాదు. తండేల్ తో నాగచైతన్య ఫామ్ లోకి వచ్చాడు. లెనిన్ చూస్తుంటే అఖిల్ కు మొదటి సూపర్ హిట్టు దక్కేలా ఉంది. సుమంత్ కు అనగనగా చాలా పేరు తీసుకొస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో నాగార్జున సైతం లైన్ లోకి వచ్చేస్తే అక్కినేని ఫ్యాన్స్ కు పండగే. జైలర్ 2లో విలన్ అంటే దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ చాలా వయొలెంట్ గా డిజైన్ చేసి ఉంటాడు. దానికి నాగ్ ఎంత వరకు రైట్ ఛాయస్ అనేది సులభంగా నిర్ణయించుకునేది కాదు. అసలు కూలిలో కూడా రోలెక్స్ లాంటి క్యారెక్టరైజేషన్ వల్లే నాగ్ ఒప్పుకున్నాడనేది ఎప్పుడో బయటికొచ్చిన మ్యాటర్. దానికి తగ్గట్టే టీజర్ లో ఆయన బ్యాక్ విజువల్ బాగా వైరలయ్యింది. ఫామ్ లోకి వస్తున్న టైంలో జైలర్ 2 లాంటి వాటిలో నెగటివ్ షేడ్స్ ఉన్న రోల్స్ చేయడం అంత సేఫ్ కాకపోవచ్చు.

## 'థగ్ లైఫ్' ఒరిజినల్ స్టోరీ ఎవరిది?



నాయగన్.. ఇండియన్ సినిమా హిస్టరీలోనే గ్రేటెస్ట్ ఫిలిమ్స్‌లో ఒకటి. 'టైమ్' సంస్థ ప్రకటించిన ప్రపంచ అత్యుత్తమ వంద చిత్రాల జాబితాలో చోటు దక్కించుకున్న ఘనత ఈ సినిమా సొంతం. అంత గొప్ప సినిమాను అందించిన మణిరత్నం, కమల్ హాసన్ జోడీ నుంచి 37 ఏళ్ల పాటు మరో సినిమా రాకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయమే. ఎట్టకేలకు వీరి కలయికలో 'థగ్ లైఫ్' రాబోతోంది. జూన్ 5న పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాల మధ్య ఈ చిత్రం విడుదల కానుంది. రిలీజ్ దగ్గర పడుతుండగా.. ఈ సినిమా కథ గురించి దర్శకుడు మణిరత్నం ఆసక్తికర విషయం వెల్లడించారు. దీనికి మూల కథ రాసింది కమల్ హాసనేనట. ఆయన కథను తాను మార్చి 'థగ్ లైఫ్'గా తీసినట్లు ఆయన తెలిపారు.కమల్ 'అమర్ హై' పేరుతో రాసిన ఓ స్క్రిప్టును కొన్నేళ్ల ముందు తాను చదివానని.. అందులో ఒక పాయింట్ తనకు బాగా నచ్చిందని మణిరత్నం తెలిపారు. ఆ పాయింట్ పట్టుకుని.. దానికి 'నాయగన్' తరహా ట్రీట్మెంట్ ఇచ్చి 'థగ్ లైఫ్' కథను తీర్చిదిద్దినట్లు మణిరత్నం వెల్లడించారు. కాబట్టి ఈ సినిమాకు మూల కథ క్రెడిట్ కమల్‌కే దక్కుతుందని ఆయన తెలిపారు. సినిమాలో 'నాయగన్' ఛాయలు ఉంటాయని ఆయన చెప్పకనే చెప్పేశారు. కమల్ గొప్ప నటుడే కాదు.. మేటి రచయిత, దర్శకుడు కూడా. 'దశావతారం', 'ఉత్తమ విలన్' సహా పలు చిత్రాలకు ఆయన కథ అందించారు. 'హేరామ్','విశ్వరూపం' సహా కొన్ని చిత్రాలను డైరెక్ట్ చేశారు.

## సత్య చితగ్గొట్టేశాడు



టాలీవుల్లో ప్రస్తుతం మాంచి ఊపుమీదున్న కమెడియన్ ఎవరంటే.. సత్య పేరే చెప్పాలి. ఒక ప్రత్యేకమైన కామెడీ టైమింగ్ ఉన్న సత్య.. సరైన పాత్ర పడితే ఎలా చెలరేగిపోతాడో చాలా సినిమాలు రుజువు చేశాయి. 'మత్తు వదలరా-2' తన కెరీర్‌కు పెద్ద మలుపు అని చెప్పాలి. ఆ సినిమా పెద్ద హిట్ కావడంలో అత్యంత కీలక పాత్ర సత్యదే. తన కామెడీనే సినిమాను డ్రైవ్ చేసింది. కానీ తర్వాత సత్యకు సరైన పాత్రలు పడట్లేదనే అసంతృప్తి ప్రేక్షకుల్లో వ్యక్తమైంది. ఐతే ఇప్పుడు సత్య కామెడీ టైమింగ్‌ను పూర్తిగా వాడుకునే ఒక క్యారెక్టర్ అతడికి దక్కినట్లే కనిపిస్తోంది. అదే.. బెట్టింగ్ భోగి. ఐతే ఈ పాత్ర సినిమాలోనిది కాదు. సత్య తొలిసారిగా నటిస్తున్న ఓ వెబ్ సిరీస్‌లోనిది. అదే.. 3 రోజెస్2. ఆహా ఓటీటీలో త్వరలోనే స్ట్రీమింగ్ కానున్న ఈ సిరీస్ నుంచి సత్య క్యారెక్టర్‌కు సంబంధించిన టీజర్ రిలీజ్ చేశారు. బెట్టింగ్ యాప్స్ తాలూకు దుష్పరిణామాల గురించి ఈ మధ్య ఎంత పెద్ద చర్చ జరిగిందో తెలిసిందే. ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ మీద ఉక్కుపాదం మోపుతున్న తరుణంలో బెట్టింగ్‌కు బానిసైన ఓ కుర్రాడి పాత్రను సత్య కోసం తీర్చిదిద్దారు. ఐతే టాపిక్ సీరియస్ అయినా.. దాన్ని సత్య టైమింగ్‌కు తగ్గట్లు భలే ఫన్నీగా తీర్చిదిద్దారు. ఓ మంచి సందేశాన్ని ఒక కామెడీ క్యారెక్టర్ ద్వారా చెబితే జనాలకు బాగా ఎక్కుతుందనడంలో సందేహం లేదు. ట్రెండీ మీమ్స్‌ను వాడుకుంటూ ఈ పాత్రను చాలా ఫన్నీగా తీర్చిదిద్దినట్లున్నారు మేకర్స్. రెండు నిమిషాల నిడివి ఉన్న టీజర్లో సత్య ప్రతి పంచ్ పేలింది. తన పాత్ర హిలేరియస్‌గా ఉండబోతోందనే సంకేతాలు ఇచ్చింది టీజర్. '3 రోజెస్' ఫస్ట్ సీజన్ ఓ మోస్తరు స్పందన తెచ్చుకుంది. కానీ రెండో సీజన్‌ను కేవలం సత్య కోసమే జనం చూసేలా ఉన్నారు. అంత ఇంట్రెస్టింగ్‌గా టీజర్ కట్ చేసింది టీం.

# ఒక సినిమా 2 క్లైమాక్సులు



జూన్ 6 విడుదల కాబోతున్న బాలీవుడ్ మల్టీస్టారర్ హౌస్ ఫుల్ 5 దర్శక నిర్మాతలు ఒక వెరైటీ ప్రయోగం చేశారు. రెండు క్లైమాక్స్ లు షూట్ చేసి కొన్ని థియేటర్లలో ఒకటి, ఇతర స్క్రీన్లలో వేరొకటి ప్రదర్శించబోతున్నారు. ప్రపంచంలోనే ఇది మొదటిసారని ఇవాళ ట్రైలర్ లాంచ్ లో చెప్పడం చూసి అందరూ షాక్ తిన్నారు. రెండు వెర్షన్లకు సెన్సార్ విడివిడిగా చేయించడం విశేషం. అయితే ఎక్కడ ఏ క్లైమాక్స్ ఉందో సినిమా చూస్తే కానీ తెలియదట. ఉదాహరణకు ప్రసాద్ మల్టీప్లెక్స్ లో ఎండింగ్ ఒకలా ఉంటే దానికి దగ్గర్లో ఉండే పివిఆర్ పంజాగుట్టలో ఇంకోలా ఫినిషింగ్ ఉంటుందన్న మాట. రెండు షోలు చూస్తేనే తేడా తెలుస్తుంది.ఇలా ఎందుకు చేశారంటే కిక్కు కోసమని రవితేజ స్టైల్ లో చెబుతున్నారు. నిజానికి ఇలా రెండు క్లైమాక్స్ లు తీయడం ఇదేం మొదటిసారి కాదు. ఆల్ టైం క్లాసిక్ షోలే చివరి ఘట్టాన్ని రెండు రకాలుగా తీశారు. ఒకదాంట్లో అంజాద్ ఖాన్ ని సంజీవ్ కుమార్ చంపే సీన్ ఉంటే మరొకటి అంజాద్ ఖాన్ ని పోలీసులు అరెస్ట్ చేసినట్టుగా ఉంటుంది. సెన్సార్ అభ్యంతరం మేరకు రెండోదాన్ని లాక్ చేశారు నిర్మాత. యూట్యూబ్ లో ఈ వ్యత్యాసం చూడొచ్చు. కృష్ణ, నాగార్జున కలయికలో వచ్చిన వారసుడులో ముందు కృష్ణ చనిపోయినట్టుగా చూపిస్తారు. ఫ్యాన్స్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో తర్వాత హ్యాపీ ఎండింగ్ గా మార్చేశారు. ఇలా పలు ఉదాహరణలున్నాయి కానీ హౌస్ ఫుల్ 5 మాత్రం వీటికి భిన్నంగా ప్లాన్ చేసింది. అక్షయ్ కుమార్, అభిషేక్ బచ్చన్, రితీష్ దేశముఖ్, జాక్వలిన్ ఫెర్నాండేజ్, జాకీ ష్రాఫ్, నానా పాటేకర్, జానీ లివర్, నర్గిస్ ఫక్రే, సోనమ్ బాజ్వా, ఫర్దీన్ ఖాన్, డినో మోరియా ఇలా చాలా పెద్ద క్యాస్టింగ్ నటించిన ఈ కామెడీ ఎంటర్ టైనర్ కు తరుణ్ మన్సుఖని దర్శకత్వం వహించారు.

## నాగ్ డిజాస్టర్ ఇష్టమన్న ధనుష్

జూన్ 20 రాబోతున్న కుబేర మీద విభిన్నమైన అంచనాలున్నాయి. సాఫ్ట్ అండ్ ఎమోషనల్ సినిమాలతో పేరు తెచ్చుకున్న దర్శకుడు శేఖర్ కమ్ముల ఈసారి సీరియస్ డ్రామాని ఎంచుకున్నాడు. గతంలో లీడర్ చేశాడు కానీ అది పూర్తిగా పొలిటికల్ బ్యాక్ డ్రాప్. అయితే ఈసారి క్రైమ్ ని ఎంచుకున్నాడు. సార్ తో తెలుగులోనూ మంచి మార్కెట్ ఏర్పరుచుకున్న ధనుష్ చేస్తున్న రెండో టాలీవుడ్ స్ట్రెయిట్ మూవీ ఇది. రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తుండగా దేవిశ్రీ ప్రసాద్ సంగీతం ప్రత్యేక ఆకర్షణ కానుంది. ఈ సందర్భంగా ధనుష్ ఇస్తున్న ఇంటర్వ్యూలలో కొన్ని ప్రత్యేక విశేషాలు బయట పడుతున్నాయి.నాగార్జునతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం గురించి ధనుష్ మాట్లాడుతూ తనకు ఇష్టమైన ఆయన సినిమాల్లో రక్షకుడు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాడు. అప్పట్లో కుంజుమోన్ నిర్మాణంలో భారీ బడ్జెట్ తో రూపొందిన ఈ ప్యాన్ ఇండియా మూవీ మాములు డిజాస్టర్ కాదు. ఏఆర్ రెహమాన్ సంగీతం మినహాయించి కంటెంట్ పరంగా ఆడియన్స్ ని ఏ మాత్రం ఆకట్టుకోలేకపోయిన రక్షకుడు ఆ టైంలో వచ్చిన సూపర్ ఫ్లాప్ గా మీడియాలో చాలా కథనాలొచ్చాయి. దర్శకుడు ప్రవీణ్ గాంధీకి తర్వాత ఒకటి రెండు అవకాశాలు దక్కినా త్వరగా కనుమరుగైపోయాడు. కుంజుమోన్ సైతం నష్టాలు తట్టుకోలేక చాలా కాలం ప్రొడక్షన్ ఆపేశారు. రక్షకుడు వెనుక ఇంత పెద్ద స్టోరీ ఉంది. అయినా సరే ఈ సినిమాలో ఫ్యాన్ మూమెంట్స్ కొన్ని బాగుంటాయి. ముఖ్యంగా విలన్ గ్యాంగ్ ని నాగార్జున వెంటపడి తరిమే ఎపిసోడ్, క్లైమాక్స్ లాంటివి అబ్బురపరుస్తాయి. కాకపోతే కథ కథనాలు సరిగా లేకపోవడంతో జనాలు రిసీవ్ చేసుకోలేదు.



## డేంజర్ గేమ్ ఆడుతున్న ఆమిర్ ఖాన్

థియేటర్ రిలీజ్ తర్వాత డిజిటల్ స్ట్రీమింగ్ కు సంబంధించి అమీర్ ఖాన్ చేయబోతున్న సాహసం ఇప్పుడు బాలీవుడ్ లోనే కాదు అన్ని వర్గాల్లోనూ హాట్ టాపిక్ గా మారింది. జూన్ 20 విడుదల కాబోతున్న సితారే జమీన్ పర్ ఆయన ఏ ఓటిటికి అమ్మరట. ఎనిమిది వారాల తర్వాత నేరుగా యూట్యూబ్ లో పే పర్ వ్యూ మోడల్ లో రిలీజ్ చేయాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం. ఇది రెండు వారాల క్రితమే వచ్చిన న్యూసే అయినా ఇప్పుడు ఖరారుగా ఫిక్సయినట్టుగా అమీర్ సన్నిహిత వర్గాల నుంచి వినిపిస్తున్న మాట. ఒకవేళ ఇదే నిజమైతే ఒక నిర్మాతగా అమీర్ ఖాన్ చాలా డేంజరస్ గేమ్ ఆడబోతున్నాడు.ఎందుకంటే ఓటిటిలతో పోలిస్తే యూట్యూబ్ పైరసీ చేయడం కొంత తేలికని అధిక శాతం నుంచి వినిపిస్తున్న అభిప్రాయం. నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, హాట్ స్టార్ లాంటి ఇంటర్నేషనల్ ఓటిటిలే పైరసీని కట్టడి చేయలేక సైలెంటయ్యాయి. అలాంటిది ఒక ప్రీమియం అకౌంట్ తో యూట్యూబ్ ని హ్యాక్ చేయడం పెద్ద కష్టం కాకపోవచ్చు. సరే డబ్బులు కట్టి అక్కడ చూస్తారు అనుకున్నా రెండు నెలల పాటు జనం వేచి చూస్తారా అనేది పెద్ద ప్రశ్న. ఇటీవలి కాలంలో హెచ్డీ ప్రింట్లు మొదటి రోజే ప్రత్యక్షమవుతున్నాయి. ముఖ్యంగా బాలీవుడ్ మూవీస్ కి ఈ బెడద తీవ్రంగా ఉంది. తర్వాత తెలుగు తమిళ సినిమాలకు పాకింది. వీటికి కట్టడి చేయడం అమీర్ ఖాన్ వల్ల అయ్యేపని కాదు. అలాంటప్పుడు ఏదైనా ఓటిటికి మంచి రేటుకి ఇచ్చేస్తే టెన్షన్ ఉండేది కాదన్నది ఒక కామెంట్. ఎందుకంటే ఆఫర్స్ అయితే క్రేజీగా వచ్చాయి.




## కుటుంబ అంశాలు, అన్ని రకాల ఎమోషన్స్‌తో..

ప్రస్తుతం ఉన్న తరుణంలో ఓ ఫ్యామిలీ ఎమోషన్స్, కుటుంబ కథా చిత్రాలు, విలువలను చాటి చెప్పే కథల్ని నిర్మించడం అం టే మామూలు విషయం కాదు. అలాంటి ఓ సం దేశాత్మక చిత్రంగా 'షష్టిపూర్తి' సినిమాను రూపేశ్ నిర్మించారు. నిర్మాతగానే కాకుండా హీరోగానూ నటించారు. డా.రాజేంద్ర ప్రసాద్, అర్చ న, ఆకాంక్ష సింగ్ ప్రధాన పాత్రల్లో ఈ చిత్రాన్ని పవన్ ప్రభ తెరకెక్కించారు. మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రం మే 30న విడుదల కాబోతోంది. ఈ క్రమంలో హీరో, నిర్మా త రూపేశ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పిన విశేషాలు..ఎక్కువగా ఎంజాయ్ చేశా.. 'షష్టిపూర్తి' కథ నాకు చాలా నచ్చింది. ప్రస్తుతం ఇలాంటి కథలే రావడం లేదు. హింసతో కూడిన చిత్రాలే వస్తున్నాయి. ఇలాంటి విలువలతో స్క్రిప్ట్ నా వద్దకు రావడంతో ఎంతో ఆనందించాను. ఇందులో అన్ని రకాల అంశాలుంటాయి.ఈ చి త్రాన్ని నిర్మించడం ఆనందంగానే ఉన్నా.. నటించడాన్ని ఎక్కువగా ఎంజాయ్ చేశాను. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంది. అన్ని రకాల ఎమోషన్స్‌తో.. 'షష్టిపూర్తి' పూర్తిగా కల్పిత చిత్రమే. కానీ ఇందులోని పాత్రల్ని చూస్తే ఆడియెన్స్ మాత్రం తమని తాము చూసుకున్నట్టుగా కనెక్ట్ అవుతారు. ప్రస్తుతం అసలు స్వచ్ఛమైన ప్రేమను కూడా చూ పించడం లేదు. ఇందులో కుటుంబ అంశాలతో పాటుగా అన్ని రకాల ఎమోషన్స్‌ను చూపించాం.అలా ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చా.. ఈ కథను రాజేంద్ర ప్రసాద్ కోసమే పవన్ ప్రభ రాసుకున్నారు. ఆయన కొడుకుగా నటించే వారి ది కొత్త మొహం అయితే ఎలాంటి అంచనాలు లేకుండా సినిమాను చూస్తారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NUMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM